
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
2 మే 2026
పేజీలు - 8



# భూపాలపల్లిలో వానరాల బెడద



## కోతుల చేష్టలకు ఒకరు బలి

### భయంతో పరుగులు తీసి కిందపడి మృతి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో వానరాల బెడద తగ్గడం లేదు.. బాధిత ప్రజలు పదే పదే అధికారులకు ఫిర్యాదు చేసినా, అవి బుట్ట దాఖలయ్యాయి.. కోతుల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ఆ వైపు చర్యలేమి తీసుకోకపోవడంతో ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.. అధికారుల నిర్లక్ష్యం, వానరాల స్వైర విహారం వెరిసి ఒకరు ప్రాణాలను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది..**



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జవహర్‌నగర్ కాలనీలో గురువారం సాయంత్రం ఐదు గంటల సమయంలో తన ఇంటి వద్ద ఉన్న హరికిషన్ పై కోతుల గుంపు ఒక్కసారిగా దూసుకువచ్చింది. దీంతో ఖంగుతిన్న హరికిషన్ భయంతో పరుగులు తీయగా, కాలుజారి బండరాయిపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనతో జవహర్‌నగర్ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. పట్టణంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గుంపులు గుంపులుగా వానరాలు సంచరిస్తుండడంతో స్థానిక ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడూ, ఎవరి మీద కోతులు దాడి చేస్తాయో.. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయం గుప్పిట్లో పట్టణ ప్రజలు మసలుతున్నారు. కోతుల బెడదపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమావేశాలు నిర్వహించి కోతులను పట్టిస్తామని చెప్పడం తప్పా ఆచరణలో ఎలాంటి చర్యలు లేవని విమర్శిస్తున్నారు. ఇటీవల మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో కోతులను పట్టించేందుకు తీర్మానాలు చేసినప్పటికీ అవి కాగితాలకే పరిమితమయ్యాయని స్థానికులు చెబుతున్నారు. పట్టణంలో రోజుకో చోట కోతుల దాడులు జరుగుతున్నా, నివారణ చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారనే మిగతా 10లో..



# మొక్కజొన్న రైతులను ఆదుకుంటాం

## ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

- అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం తరపున ఆదుకుంటాం
- కన్నీరుమున్నీరైన మహిళా రైతు అమీనా బేగంను ఓదార్చిన ఎమ్మెల్యే



**కుబీర్, మే 01, (జనంసాక్షి):** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హామీ ఇచ్చారు. శుక్రవారం కుబీర్ మండలంలోని పార్డి (కె) గ్రామంలో విద్యుత్ షాక్‌తో దగ్ధమైన మొక్కజొన్న చేన్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ ప్రమాదంలో 14 మంది రైతులకు చెందిన సుమారు 21 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా కాలి బూడిదైంది. ఈ సందర్భంగా తన పంట కళ్ళముందే కాలిపోవడంతో మహిళా రైతు అమీనా బేగం ఎమ్మెల్యేను పట్టుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. "చేతికొచ్చిన పంట బుగ్గిపాలైంది.. ఇక మా బతుకు ఆగమైపోయింది" అంటూ ఆమె రోదించిన తీరు అక్కడ ఉన్న వారందరినీ కంటతడి పెట్టించింది. ఎమ్మెల్యే ఆమెను అక్కున చేర్చుకుని, ప్రభుత్వం నుంచి పూర్తి భరోసా కల్పిస్తామని ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మిగతా 10లో..

# మక్కల కొనుగోళ్లు చేయకుంటే పోరాటం

- మాజీ మంత్రి దయాకర్ రావు



**పాలకుర్తి, మే 01(జనంసాక్షి) :** నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో మక్క జొన్నలు విక్రయించేందుకు తీసుకువచ్చి నెల రోజులు కావస్తున్న. కొనుగోళ్ల చేసేవారు లేక రైతులు ఆందోళన చెందుతున్నారని. త్వరలో కొనుగోలు చేయకుంటే ఉద్యమాలు చేపడుతామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్లో లోని మక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి. పరిశీలించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ మార్కెట్లో మక్కజొన్నలను పోసి నెల రోజులు అవుతున్న అదికారులు స్పందించడం లేదని రైతులు దయాకర్ రావు ముందు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు లేకుండా పోయాయని విమర్శించారు. పాలకుర్తి వ్యవసాయ మార్కెట్లో నెల రోజుల నుంచి మక్క రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి కాం గ్రెస్ ప్రభుత్వంలో దాపురించిందని అన్నారు. లారీలు రావడంలేదు, గన్నీ బ్యాగులు ఆందుబాటులో లేకపోవడం, కాంటా వేయక పోవడంతో రైతులు మార్కెట్ లోనే నిద్రిస్తున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ నెల 5 వరకు మక్కలు కొనుగోలు చేయకుంటే రైతుల పక్షాణ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసరావు, బొబ్బాల ఆశోకిరెడ్డి, కారుపోతుల వేణు, మాచెర్ల ఎల్లయ్య, సర్పంచులు కమ్మగాని విజయ, బానోతు మహేందర్ నాయక్, సురేష్ నాయక్, కత్తి దస్తగిరి, కర్ణాకర్రెడ్డి, రవివర్మ, కమ్మగాని నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జొన్న పంట దగ్ధం

**కుంటాల, మే 01 (జనం సాక్షి):** అందకుర్ గ్రామ శివారులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారు రెండు ఎకరాల జొన్న పంట దగ్ధమైంది. ఈ ఘటనలో రైతు సమ్మెట వెంకటేష్ కు సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లింది. రైతు వెంకటేష్ తన రెండు ఎకరాల జొన్న పంటను కోసి ఆరబెడుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. విద్యుత్ వైర్లు తెగిపడటంతో ఏర్పడిన నిప్పురవ్వలు ఆరబెట్టిన జొన్న పంటపై పడి మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై స్థానిక నాయకులు స్పందించారు. కుంటాల బిఆర్ఎస్ మండల నాయకులు పడకండి దత్తు, అందకూరు సర్పంచ్ ప్రశాంత్, మాజీ సర్పంచ్ కిషన్, మాజీ ఉపసర్పంచ్ వినోద్, రాజేశ్వర్, మల్లేష్ తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రైతు వెంకటేష్ కు జరిగిన నష్టాన్ని అధికారులు గుర్తించి, తగిన పరిహారం



అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకుని రైతుకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అండర్ రైల్వే గేట్‌లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు



**వరంగల్ ఈస్ట్, మే 01 (జనం సాక్షి)**మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 140వ మే డే ఉత్సవాలు జరపాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నగర కమిటీ ఆధ్వర్యంలో అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని వివిధ ప్రాంతాలలో కార్మికులు ఎర్రజెండాలను ఎగిరేశారు.ఖిలా వరంగల్ పడమర కోట మధ్య కోట చిల్డ్రన్స్ పార్కు పెట్రోల్ పంప్ సెంటర్ శంభునిపేట సెంటర్ నక్కల పెల్లి నల్లకుంట తదితర ప్రాంతాలలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు జెండాలు ఎగురవేశారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు పూసల సత్యం వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్ పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ ఐఎఫ్టియు నగర అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర జయ బాబు బన్న నర్సింగ్గం మన్నె కరుణాకర్ నవీన్ ఎండి అక్బర్ గద్దల ప్రభాకర్ ఏలియా రాజు బండి వెంకన్న హరిబాబు మన్నె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మికుల జెండా ఆవిష్కరణ



**ములుగు/వెంకటాపూర్,మే1(జనం సాక్షి):-**వెంకటాపూర్ రామప్ప 141 వ మేడే దినోత్సవ జెండాను అవిష్కరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ మరియు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య మాట్లాడుతూ 8 గంటల పని దినాల కోసం జరిగిన వేలాదిమంది అమరులై నేటికీ 141 వ సంవత్సరాలు అవుతుంది అన్నారు మళ్లీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 12 గంటలు పనిచేసే విధంగా చట్టాలను మారుస్తూ కార్మికులను మరో పోరాటానికి కోల్పోతుంది అన్నారు. సామాన్య కార్మికులకు అవసరమైన 44 కార్మిక చట్టాలు పోరాటాల ద్వారా సాధించుకునేవారు ఇందులో పాల్గొన్నారు. కొక్కుల రాజేందర్,మిల్కూరి ఐలయ్య, చెన్నూరు శ్రీనివాస్,జంగిలి రవి,మామిడి శెట్టి కోటి,పోలోజు రామాచారి, రాజేశ్వరరావు,కూరేళ్ల సాంబయ్య,గాలి సమ్మయ్య,గుర్రం రమేష్ ,వేణు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

**నెన్నెల్, మే 1 (జనం సాక్షి)**గంగారం గ్రామ పంచాయతీలో మేడే సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు కల్వల బాపు, నీలం కుమారస్వామి లను సర్పంచ్ జాడి రాజ్ కుమార్ శాలువలతో సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమని, ప్రతి ఒక్కరూ వారికి గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. కరోనా వైరస్ వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి గ్రామాల్లో సేవలందించిన గొప్పతనం పారిశుద్ధ్య కార్మికులదేనని గుర్తుచేశారు.గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా వారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గంగారం కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొలాస కళ్యాణ్, యువకులు దెబ్బ అశోక్, శ్రీరాములు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం



**గంగారం మే 01 (జనం సాక్షి)** 140 వ మేడే సందర్భంగా గంగారం మండలం, పందెం లలో టియుసిఐ జెండాను ఆవిష్కరి ంచుకున్నారు. ఈ కార్యక్రమశీ లో ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలని 8 గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని, పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మే డే అని అన్నారు. 1886 సంవత్సరంలో మే 1న శ్రామిక వర్గ,కార్మిక వర్గ పోరాట దినంగా పాటించాలనినిర్ణయించారన్నారు ఆ పోరాట ఫలిమే డే స్ఫూర్తి కి భిన్నంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి, రక్తతర్పణతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో నేడు కార్మిక వర్గంపై పెరుగుతున్న పనిభారానికి, పనిగంటల పెంపుకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఒకటై కార్మిక హక్కుల అమలకై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈనాడు మోడీ ఫాసిస్ట్ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను సవరిస్తూ కార్మిక వర్గాన్ని శ్రమని దోచుకుంటూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూన్నాయని ఈ ఫాసిస్టు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రజానీకం ఏకతాటిపై కొచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ నాయకులు హైమద్ నరసయ్య హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు వసంతరావు, కాంతారావు సమ్మయ్య రవి శ్రీను ఈశ్వర్ సతీష్ సాయి సాగర్ లక్ష్మీనారాయణ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంపదకు మూలం శ్రమ...శ్రమను గౌరవిద్దాం

- అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- లక్ష్మీపురం మార్కెట్లో మే డే ఉత్సవాలు



**వరంగల్ బ్యూరో, మే 01 (జనం సాక్షి)** సంపదకు మూలం శ్రమ అని ఆ శ్రమను అందరు గౌరవించాలని తెలంగాణ రాష్ట్రం అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు వరంగల్ లక్ష్మీ నగర్ కూరగాయల మార్కెట్ అమాలి యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన 140వ మేడే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రివర్యులు కొండా సురేఖ జెండాను ఆవిష్కరించి కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు బోగి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కార్మికులను ఉద్దేశించి గౌరవ మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సంపదకు మూలమే శ్రమని శ్రమ లేనిది సంపద లేదని కావున సమాజాబి వృద్ధిలో కార్మికుల శ్రమ ఎంతో కీలకమైందని కార్మికుల శ్రమను గుర్తించాలని, గౌరవించాలని కొనియాడారు. ఈ సందర్భ ంగా కూరగాయల మార్కెట్ హామాలి కార్మికులకు విశ్రాంతిభ వనము మరియు రెగ్యులర్గా డాక్టర్ చెక్ అప్ గ్రేన్ మార్కెట్ నుంచి రోజు డాక్టర్లు వచ్చే విధంగా అలాగే ఇప్పటివరకు ప్రతినెలా ఇచ్చే 25 వేల తో పాటు అదనంగా ఇంకో 25 వేలు కలిపి మొత్తం 50 వేల రూపాయలు ప్రతినెల మందులకు మంజూరు చేస్తామని అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్కు మార్కెట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అలాగే కార్మికులకు ఎలాంటి బీమా పథకాలు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు మరియుచనిపో యినపు ్పడు వారి కుటుంబాలకు సపోర్టు లేకుండా ఇబ్బంది పడుతున్నారని ఈ క్రమంలో పోస్ట్ ఆఫీస్ నుంచి అసంఘటిత కార్మికులకు 549 రూపాయలతో ప్రమాద బీమా సౌకర్యం ఉందని, ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని మార్కెట్ పరిధిలో పనిచేస్తున్న 1325 మంది అమాలి కార్మికులకు మొత్తం బీమా రూపాయలు కూడా మార్కెట్ భరిస్తుందని అందరి కార్మికులకు బీమా సౌకర్యాన్ని మార్కెట్ ఆఫీసు నుంచి చెల్లించి అందరికీ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. అలాగే కార్మికులకు విశ్రాంతి తీసుకునేందుకు మరియు భోజనాలు చేయడానికి 60 లక్షల రూపాయలతో మున్సిపాలిటీ నుంచి కమ్యూనిటీ హాల్ ను సాంక్షన్ చేయించామని టెండర్ ప్రాసెస్ లో ఉందని త్వరలో ఆ కమ్యూనిటీ హాల్లో కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు కార్మికులందరూ యూనిటీగా ఉంటూ మేడే స్ఫూర్తితో ఐక్యంగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్మికులకు ఎల్లవేళలా ప్రభుత్వం అలాగే మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు..అనంతరం పండ్ల మార్కెట్ లో ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు 37 డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ పాల్గొని జెండా ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ రెండవ వార్షికోత్సవ వేడుకలు



**చిట్యాల, మే 01( జనం సాక్షి):**గీతా కార్మికుల ఆరాధ దైవమైన ,శ్రీ రేణుక ఎల్లమ్మ, కంఠమహేశ్వర స్వామి, దేవాలయం రెండో వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో, గౌడ సంఘం కుటుంబ సభ్యులు శనివారం నుండి బుధవారం వరకు ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలతో వార్షికోత్సవం ముగిస్తుందని చిట్యాల గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ శుక్రవారం తెలిపారు. రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర వార్షికోత్సవం లో పూజార్ల ఆధ్వర్యంలో ఈనెల 2 న శనివారం గ్రామదేవతలు, గణపతి పూజ, 3 న ఆదివారం కంఠమేశ్వర స్వామి పూజలు, పోచమ్మ బోనాలు, 4, సోమవారం జలాభిషేకం, పోచమ్మ అమ్మవారికి, ప్రత్యేక అలంకరణ, 5 మంగళవారం ఎల్లమ్మ తల్లికి బోనాలు, బలి, ప్రత్యేక పూజలు, 6 ఎల్లమ్మ తల్లి, కంఠమహేశ్వర స్వామి పూజలు , విందు కార్యక్రమం తో ముగింపు ఉంటుందని, ఆయన తెలిపారు. రెండవ వార్షికోత్సవానికి దేవాలయం వివిధ రంగులతో అలంకరణకు సిద్ధమై, మామిడి, వేప ఆకుల తోరణాలతో, కాషాయం జెండాలు, తోరణాలతో సిద్ధమైంది. సకాలంలో గౌడ కుటుంబ సభ్యులు హాజరై వార్షికోత్సవం విజయవంతం చేయాలని అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ కోరారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెరుమండ్ల రాజు, డైరెక్టర్లు, ఆముదాలపల్లి శ్రీనివాస్, గుర్రపు రాజు, బుర్ర నరేష్, బుర్ర రాజ్ కుమార్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

### ఎస్ఎస్సీ టాపర్లను ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ, ప్రతినిధి మే 1 (జనం సాక్షి) :** విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో, మార్చి 2026లో నిర్వహించిన ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలోని 17 ప్రభుత్వ, జెడ్పీ, కేజీబీవీ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రత్యేక సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టాపర్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, ఎస్ఎస్సీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం జీవిత ప్రయాణంలో మొదటి మెట్టు మాత్రమేనని పేర్కొంటూ, తమ అభిరుచులు, ఆసక్తులకు అనుగుణంగా భవిష్యత్తు కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా, స్వయంగా తమ లక్ష్యాలను నిర్ణయించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు. అదే పట్టుదల, కృషిని ఇంటర్మీడియట్ చదువులో కూడా కొనసాగిస్తే మరింత ఉన్నత విజయాలు సాధించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలిచేలా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, ఏఎంఓ డా. బండారు మన్మోహన్, ఇతర అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం పొందిన టాపర్ విద్యార్థుల వివరాలు:కోక సిరి చందన, బొంతల సృజన, అమిరిశెట్టి చిన్ముద్ర, కర్ణే శరణ్య, మేకల లక్ష్మీ ప్రసన్న, వాసరి మహేష్, దుంప పూజిత, అదునూరి అక్షర, గడ్డం అకృతి సింధుజ, కక్కెర్ల నందిని, గుడికందుల శ్రీవాణి, అరిక్ చందనా, జాలిగాపు రమ్యశ్రీ, కుర్మ లాస్యప్రియ, పంచగిరి హర్షిత, జక్కుల శివకుమార్, బసాని అన్విత.

# దళిత రత్న అవార్డు అందుకున్న బరుపట్ల కిరీటి



**ఆత్మకూరు, మే 1 (జనం సాక్షి):** గురువారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి కి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , జగ్జీవన్ రావు, జ్యోతిరావు పూలే మహనీయుల జయంతి ఉత్సవ పురస్కారాల సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో దళితరత్న అవార్డు2026 సంవత్సరానికి గాను కిరిటికి లభించింది .సామాజిక సేవలో చురుగ్గా పాల్గొంటున్న కిరీటి సేవలను గుర్తించి మహనీయుల జయంతి ఉత్సవ కమిటి నిర్వహకులు కిరీటి ని సత్కరించి అవార్డు అందజేశారు. తనకు జరిగిన ఈ గౌరవం పట్ల తాను ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాను అన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యత పెచింది, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగుతానని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాను అన్నారు. తనకు ఈ అవార్డు రావడానికి అహర్నిశలు కృషి చేసిన మిత్రుడు శ్రేయోభిలాషి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు. అదేవిధంగా మహనీయుల ఉత్సవాల కమిటీ సభ్యులూ, కమిటీ వైస్ చైర్మన్ మేదరి రోజా రాణి, మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ కు పొన్నం మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ .చంద్రశేఖర్ ,మాట్ల బిక్షపతి ,ఆరూరి సాంబయ్య దరుగూరి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి పత్రికలు

### పంచుతుండగా ప్రమాదం

**కమలాపూర్, మే 01(జనం సాక్షి :-** కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన సదయ్య – భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడి పెళ్లి ఈ నెల 10 వ తేదీన ఉండటంతో పెళ్లి పత్రికలు పంచడా నికి ద్విచక్ర వాహనంపై పరకాల కి వెళ్తుండగా శనిగరం గ్రామంలో వాహనం అదుపుతప్పి కింద పడటంతో భాగ్యలక్ష్మి కి కాలు విరిగింది. వెంటనే 108 కి ఫోన్ చేయగా వెంటనే అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది సంజీవ్,రాములు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రి కి తరలించారు.



## ప్రతి ఒక్క కార్మికుని రక్తపు బొట్టు.మేడే వేడుకలు



**మే 01(జనం సాక్షి :**మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో హమాలీ. రైతుల కూలి మేస్త్రి సంఘాల ద్వార మేడే సందర్భంగా ఎర్ర జెండాలను ఆవిష్కరించి సంఘటిత అసంఘటిత కార్మికులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సి ఐ ఎన్ టి యూ పి మండల ప్రధాన కార్యదర్శి శనిగరపూ రాజయ్య (సర్కార్) ఆధ్వర్యములో ఆటో. రిక్షా పండ్ల లారీ ట్రాక్టర్ డ్రైవర్లకు మేడే సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్మికులకు. నూతన ఉత్తేజన్ని నింపాయి వారితో పాటు సిపిఐ మండల కార్యదర్శి రాజకుమార్ ఆధ్వర్యములో జెండాలు కొబ్బరికాయలు కొట్టి ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా కార్మికుని యొక్క గొప్పతనాన్ని కొనియాడారు ఈ సందర్భంగా.నాయకులు మాట్లాడుతూ 1883 ఆమె రికలో నీ చికాగో నగరములో కార్మికుల కు యాజమాన్యాలకు పని గంటల్లో వచ్చిన మార్పుల వలన సంఘటిత అసంఘటిత కార్మికుల మధ్య చిందిన రక్తమే ఈ మెడే గా అభివర్ణించవచ్చని అన్నారు భారతదేశం తో పాటు ప్రపంచ దేశాలు కూడా ఆ ప్రభావంతో ఆరు లేదా ఎనిమిది గంటలకు పని దినాలను కార్మిక చట్టాలు వచ్చి కార్మికుల ఐక్యతను చాటించాలి సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమములో టాటా ఏసీ యూనియన్ అధ్యక్షులు కాంధారి జనార్ధన్. జిల్లాసిపిఐ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఊట్కూరీ రాములు ప్రజా సంఘాల నాయకులు మర్రి శ్రీనివాస్ వేముల కృష్ణకర్ డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ తండా మొండయ్య ఆరేపల్లి చంద్రమౌళి వేముల కుమారస్వామి వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# వడదెబ్బతో వ్యక్తి మృతి



**మొగుళ్ళపల్లి మే 01 జనం సాక్షి** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పోతుగల్లు గ్రామ వాస్తవ్యులైన మునిగాల చందర్ ం/శీ కొమురయ్య వడదెబ్బతో మరణించడం జరిగింది. నిన్న అనగా 30/4 /2026 గురువారం రోజున ఉదయం 6 గంటలకు మొక్కజొన్న కంకి పొట్టు తీయడానికి వెళ్లిన కూలి అయినా మునిగాల చందర్ వయసు 40 సంవత్సరాలు వడదెబ్బ తో మరణించడం జరిగింది ఉదయం 6 గంటలకు వెళ్లిన వ్యక్తి సాయంత్రం నాలుగు గంటల వరకు తీవ్ర ఎండలో పనిచేయడం వలన వడదెబ్బ తగిలి ఇంటికి వచ్చి స్నానం చేసి పడుకొని నిద్రలోనే చనిపోవడం జరిగింది మృతుడికి భార్య సుమలత వయసు 38, ఇద్దరు కూతుర్లు మొదటి కూతురు స్పందన వయసు 16 సంవత్సరాలు, రెండవ కూతురు అర్చన వయస్సు 14 సంవత్సరాలు కలదు. తమ భర్త మృతి తమ కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతం అయ్యారు గ్రామంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు. వడదెబ్బతో చనిపోయిన తన భర్త కు ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను పరిష్కరించాలి

### బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ



**శాయంపేట, మే 1 (జనం సాక్షి)**శాయంపేట మండలంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వెంటనే వాటిని పరిష్కరించాలని శాయంపేట మండల బిజెపి అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే అవసరమైన గన్నీ బ్యాగులను సమకూర్చి రైతులకు సౌకర్యవంతంగా కొనుగోలు ప్రక్రియ జరగేలా చూడాలని కోరారు. అదేవిధంగా, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, విశ్రాంతి కోసం షెడ్లు, కూర్చునే సదుపాయం వంటి మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు గంటల తరబడి కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని, కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి, వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే బిజెపి తరపున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## హనుమాన్ గురు స్వాములు అడిగిన వెంటనే సహాయం

### బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ దాతృత్వం



**చెన్నారావుపేట, మే 1( జనం సాక్షి):** మాట ఇవ్వడమే కాదు.. ఆ మాటను చేతల్లో చూపించి నిజమైన ప్రజా సేవకుడిగా నిలిచారు బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్.చెన్నారావుపేట మండలంలోని చెరువుకొమ్ము తండ శివారులో గల బోడ తండ హనుమాన్ దేవాలయ అభివృద్ధికి ఆయన చేసిన తక్షణ సహాయం స్థానికులలో హర్షాతిరేకాలను నింపుతోంది. దేవాలయ అభివృద్ధి కోసం భక్తులు, స్థానికులు చేసిన ఒక చిన్న విన్నపానికి సానుకూలంగా స్పందించిన బోడ మురళి నాయక్ ఆలస్యానికి తావు లేకుండా హనుమాన్ ఆలయంలో గచ్చు పనులను పూర్తి చేయించారు. దేవుడి గుడికి చేయి అందించడం అంటే ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకోవడమే అని ఆయన ఈ సందర్భంగా నిరూపించారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, అడిగిన వెంటనే ఆచరణలో పెట్టి ఆలయ అభివృద్ధికి తోడ్పడటం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనమని గ్రామస్తులు కొనియాడారు. సేవ చేసే చేతులు, భక్తి కలిగిన హృదయం ఉంటే ఏ కార్యమైనా విజయవంతమవుతుందని బోడ మురళి నాయక్ చాటి చెప్పారు. అడిగిన వెంటనే పనులు పూర్తి చేయించినందుకు గాను చెరువుకొమ్ము తండ మరియు బోడ తండ ప్రజలు, హనుమాన్ స్వాములు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి వాంకుడోత్ జగన్, బోడ శ్రీను, శ్రీనివాస్, జాటోతు సుమన్, కన్నె స్వాములు బోడ రాము, బోడ కిషోర్, గ్రామ యూత్ నాయకులు బోడ వెంకన్న, మాజీ కోఆప్షన్ మెంబర్ బోడ ధంజా, బోడ రాజేందర్, పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండా

## స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, మే 01 ( జనం సాక్షి) :**నియోజకవర్గ అభివృద్దే తనకున్న ఏకైక ఎజెండా అని అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న, కేసీఆర్ స్వంత బిడ్డ ఎందుకు పార్టీ విడిచి బయటకు వేళ్లిందో చెప్పుకోలేని దుస్థితిలో కల్వకుంట్ల కుటుంబం ఉందని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. మండలంలోని మీదికొండ గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవా నికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నూత నంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారుల తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే గ్రామంలో 60లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపైన ఉండాలని, గ్రామస్తులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఉండే విధంగా దీవించాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణఒక్క కల్వకుంట్ల కుటుం బం అధికారంలోకి రావడానికి, అవినీతి అక్రమాల తో వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకోవడానికే ఉప యోగపడిందని ఆరోపించారు. కేసీఆర్ స్వంత బిడ్డే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అవినీతి చేశారు,తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేశారని విమ ర్శలు చేస్తోందని అన్నారు. మీరు నిజంగా నీతి మంతులు, నిజాయితీపరులు అయితే కేసీఆర్ స్వంత బిడ్డ కవిత చేసే ఆరోపణలకు వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది మీరే పార్టీ ఫిరాయింపులు మీరు నేర్పిన వ విద్యే కదా అని తెలిపారు. అంటే నువ్వు చేస్తే సంసారం... వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారమా అని దుయ్యబట్టారు.ఈ రోజు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే అది కాంగ్రెస్ ప్రభు త్వంతో కలిసి పని చేయడం వల్లేనని అన్నారు. నేను తప్పుడు పనులు చేయను, తలవంపులు తీసుకురానని అన్నారు.32ఏళ్ల రాజకీయజీవితం లో ఒక్క రూపాయి అవినీతి చేసినట్లు నిరూపించి నా ఇక్కడే రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇల్లాలో మీదికొండ గ్రామానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంపత్ కుమార్,మండల ప్రజా ప్రతినిధు లు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు, గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెక్కొండ మండల కేంద్రంలో మేడే 141వ, ఉత్సవాలు



**నెక్కొండ మే 1 (జనం సాక్షి ):**నెక్కొండ మండల కేంద్రంలో ప్రపంచ కార్మికుల దినోత్సవమైన మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది, ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, అంబేద్కర్ సెంటర్లో జెండా ఆవిష్కరించగా వ్యవసాయ మార్కెట్ హమాలి అధ్యక్షులు కూస వెంకన్న మరియు తోట వెంకన్న మార్కెట్ మెయిన్ గేట్ ముందు మేడే జెండాను ఆవిష్కరించారు ఏఐటీయూసీ అనుబంధ సంఘం రెయిన్బో పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు ఈదునూరి అనిల్ అంబేద్కర్ కూడలిలో జెండాను ఆవిష్కరించారు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఈదునూరి సాయిలు గ్రామపంచాయతీ ముందు మేడే ఆవిష్కరించారు, తాసిల్దార్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మధు మేడే జెండాను ఆవిష్కరించారు అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి కార్మికులు ర్యాలీగా అమరజీవి కామ్రేడ్ బూరుగుపల్లి లక్ష్మయ్య, స్తూపం వద్దకు వెళ్లి అన్నీ కార్మిక సంఘాల నాయకులు నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, సిఐటియు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, ఎం సిపిఐ నాయకులు జల్లే బిక్షపతి, ఏఐటియుసి, సిఐటియు, సిపిఐ, ఎంసీపీఐ, ఎమ్మార్పీఎస్ టిఎస్, నాయకులు దంతాల యాకయ్య, లైసెట్టి వినయ్, కందిక వెంకన్న, ఈదునూరి వెంకన్న, సింగం ఐలయ్య, పాకలపాటి ప్రకాష్, రాజు మేస్త్రి, వడ్డూరి కుమారస్వామి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక మేడే

### సంఘటిత అసంఘటిత కార్మిక కర్షకుల బలిదానమే మేడే వేడుకలు



**మే 1 (జనం సాక్షి )**మండల కేంద్రం తో పాటు దామెర గ్రామపంచాయతీ లో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా గ్రామ సర్పంచ్ మంకని పద్మ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ హాజరై అన్నారు ఈ వేడుకలు వ్యవసాయం కూలీల సంఘం నాయకులు పొడేటి .రమేష్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" ప్రపంచ కార్మికులారా ఏకంకండి" ప్రతి ఒక్క రక్తపు బొట్టు కార్మికుల చెమటనేనీ అన్నారు 1886 మే 1న చికాగో నగరములో కార్మికుల కోసం లేసిన ఈ విప్లవమే మేడే గా జరుపుకుంటున్నామని అన్నారు చికాగో నగరములో చిందిన రక్తమే ఎరుపు మయమై కార్మికుల పని గంటల్లో మార్పు వచ్చిందని అన్నారు చెమటోర్చిన మహాసంఘ మాములో పోరాట ఫలితమే ఈ మేడే అని ఈ సందర్భంగా అన్నారు సంఘం అధ్యక్షులు పొడేటి కొమురయ్యా మాట్లాడుతూ కార్మికులు సంఘటితంగా పనిచేసినట్లయితే విజయం సాధించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి చంద్రమౌళి వార్డ్ సభ్యులు రమేశ్ శంకర్ కార్యదర్శి పి .రమేష్. స్వామి. రవి.కర్ణకర్ .భవన నిర్మాణ కార్మికులకు సంఘ అధ్యక్షులు జక్కుల. దుర్గయ్య సదానందం కవిడ మహేందర్ సుబ్బారావు మొదలగు కార్మికులుజండా ఆవిష్కరించి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజీ కి పుట్టిన రోజు వేడుకలు



**జనంసాక్షి 1మే** ఎల్క్ తుత్తి మండలం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుకినే సంతాజీ కి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరూ ఈ కార్యక్రమానికి ఉ మ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పరికెల కిషన్ రావు , ఉమ్మడి కరీంనగర్ జిల్లా హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ముఖ్య సలహాదారు సుధాకర్ మండల ప్రధాన కార్యదర్శి మాదారావు హాజరై సంతాజీ నీ అభినందించారు సంతాజి పుట్టిన రోజు సందర్భంగా ఆశీర్వదిందించి రాబోయే రోజుల్లో వ్యవసాయానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని. మండలములోని వ్యవసాయము చేస్తున్న రైతులకు పరదర్శ కంగా సేవలు అందిస్తూ క్షేత్ర స్థాయిలో మెళకువలు అందించి వ్యవసాయ రంగములో ప్రభుత్వం అందిస్తున్న సప్సిడి రూపములో అందించే అర్వెస్టర్ .ట్రాక్టర్ .వరి నాటే మిషన్లు చుట్టే యంత్రాలు పంపు సెట్లు పైపులు మొదలైనవి రైతులకు సప్సిడి రూపములో అందించి మండలాన్ని వ్యవసాయ రంగములో అగ్రామి తీసుక రావాలని ఈ సందర్భంగా సూచనలు ఇచ్చినట్లు వారు తెలిపారు

## పాలకుర్తిలో ఘనంగా మేడే వేడుకలు



**పాలకుర్తి, మే 01(జనంసాక్షి)** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని శుక్రవారం మండల కేంద్రంలో సీఐటీయు, సీపీఐ (ఎం-ఎల్) లిబరేషన్, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యం లో వేర్వేరుగా మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీఐటీయు ఆధ్వర్యంలో డీజే సౌండ్ తో గుడివాడ చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి. ఈ కార్యక్రమంలో లిబరేషన్ మండల కార్యదర్శి కలింగరాజు, సారయ్య, గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కుక్కల సోమన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు ఎడవెల్లి (మేస్త్రి) కుమార్. దాసరి ఉప్పల య్య. జీడి సోమయ్య. సీఐటీయు బాధ్యులు బిక్షం, అంబటి సోమయ్య, ఎనగతల వెం కన్న, చిట్యాల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరులో మేడే వేడుకలు

**మే 01(జనంసాక్షి)** ఈరోజు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా తొర్రూరు పట్టణంలో నిర్వహించిన పలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు హాజరై జెండాలను ఆవిష్కరించి కార్మికులకు మే డే శు భాకాంక్షలు తెలిపారు.తొర్రూరు పట్టణ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మి కులు, నిర్మాణ కార్మికులు, వివిధ రంగాల కార్మికులు అందిస్తున్న సేవ లు అభినందనీయమని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముద్దసాని సురేష్, పేర్ల జంపన్న, టియుసిఐ జిల్లా అధ్య క్షులు కొత్తపల్లి రవి, సిపిఐ నాయకులు తమ్మిర విశ్వేశ్వరరావు, ఓమ బిక్షపతి, శ్రీమన్నారాయణ,సిఐటియు ఎండి యాకుబ్, పాల్గొన్నారు.



## టెన్త్ టాపర్లకు సన్మానం



**పాలకుర్తి, మే 01(జనంసాక్షి)** ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మండలంలో అత్యధిక మార్కులు సాధించిన పాలకుర్తి జెడ్పీఉన్నత విద్యార్థులను మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య శాలువతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాల ఆవరణలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సందంర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి మండలానికే కాకుండా జిల్లాలోనే మంచి గుర్తింపును తీసుకువచ్చిన విద్యార్థులు దేశబోయిన మానస (565). గిరగాని సిరిచందన (563), బానోతు అనూష (560) భగవత్ శ్రీజ (543), బాలగాని సంజన (539)లను విద్యాశాఖ ఘనంగా సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పాయం శోభారాణి, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, అశోక్ కుమార్, బలరామ్, రామకృష్ణ, సోమల్లు. తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**సారంగాపూర్,మే1(జనం సాక్షి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నాగపూర్ గ్రామ పంచాయతీ లో ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అబ్దుల్ అజీజ్ ఖాన్, గ్రామ సర్పంచ్ జాదవ్ లలితబాయి, హౌసింగ్ ఏ ఈ నాగార్జున, గ్రామ కార్యదర్శి గోపికృష్ణ , గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే నూతన ఆవిష్కరణలు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య




**మంచిర్యాల ప్రతినిధి, మే 1, (జనంసాక్షి )**విద్యార్థి దశ నుండి విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని నూతన ఆవిష్కరణ దిశగా తమ మేధస్సును పెంపొందించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని జిల్లా సైన్స్ కేంద్రంలో జిజ్ఞాస ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి సైన్స్ శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ లతో కలిసి సందర్శించి ప్రయోగాల బోధన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని తెలిపారు.జిల్లాలో నిర్వహిస్తున్న వేసవి సైన్స్ శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని, సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో అపారమైన అనుభవం ఉన్న ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, జిల్లా సైన్స్ ఆక్టివిటీస్ లో రాష్ట్రంలోనే మంచి పేరుతో ఉందని, దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాల్లో జిల్లా విద్యార్థులు పాల్గొన్నారని, ఈ అభివృద్ధిలో జిల్లా విద్యాశాఖ, సైన్స్ కేంద్రం కృషి అభినందనీయమని తెలిపారు. జిల్లా సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో జిజ్ఞాస మొబైల్ వ్యాన్ ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలలో ప్రయోగాలు నిర్వహిస్తూ విద్యా సంవత్సరం మొత్తం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేసవి సెలవులలో విద్యార్థులు సమయం వృధా చేయకుండా సైన్స్ పట్ల, సైన్స్ ప్రయోగాల పట్ల అవగాహన ఏర్పరచుకొని, నూతన ఆవిష్కరణల దిశగా వెళ్లేందుకు ఈ శిబిరం ఉపయోగపడుతుందని, ఉపాధ్యాయులు కృత్యాధార పద్ధతి ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు చేసిన పలు ప్రయోగాలను ఆసక్తిగా గమనించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, కొప్పుల తిరుపతి, రాజేశం, శ్రీ మూర్తి, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


# పిల్లల మెరుగైన జీవన విధానానికి ప్రభుత్వం కృషి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ,మే 1, జనంసాక్షి** జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పిల్లలలో ఏర్పడే జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, ఎదుగుదల అంశాలలో ఎదురయ్యే సమస్యలన పరిష్కరించి మెరుగైన జీవన విధానం అందించేందుకు ప్రభుత్వం చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటుచేసిన బాల భరోసా కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేద వ్యాస్, ఆర్.ఎం.ఓ. శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలతో ఏర్పడే జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, ఎదుగుదల లోపాలను అధిగమించి పిల్లలకు మెరువైన జీవన విధానం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పిల్లలలో వ్యాధులను నియంత్రణ దిశగా వ్యాక్సినేషన్ అందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న వారిని గుర్తించి సరైన వైద్య చికిత్స, పౌష్టికాహారం అందించడం ద్వారా సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రం నుండి పాఠశాల స్థాయి వరకు విద్యార్థుల ఎదుగుదలపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మహిళ, శిశు ప్రత్యేక వారం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 974 అంగన్వాడీ కేంద్రాలలో ఆర్ బి ఎస్ కే వైద్య బృందాలు పర్యటించి సుమారు 38 వేల 700 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించి, ఇందులో 21 మంది పిల్లలను గుర్తించి వారికి సూపర్ స్పెషాలిటీ వైద్యులచే వైద్యం అందించడం జరుగుతుందని, 14 సంవత్సరములు నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ ఇప్పించడం ద్వారా క్యాన్సర్ ను రాకుండా నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిడిపిఓలు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఆర్ బి ఎస్ కే వైద్యులు, బాలల సంరక్షణ విభాగం అధికారి ఆనంద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా ఎర్రజెండా రెపరెపలు




**బెల్లంపల్లి, మే 1, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గంలో మేడే సందర్బంగా ఎర్రజెండా రెపరెపలాడింది. బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట, బెల్లంపల్లి, తాండూర్, నెన్నెల, బిమిని, కన్నెపల్లి, వేమనపల్లి మండలాల్లో కార్మికులు, శ్రామికులు ఎర్రజెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. బెల్లంపల్లి పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, టీఎస్టీయూసీ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సింగ్, ఎంసిపిఐయూ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, సింగరేణి గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు అంబాలా మహేందర్ ఎర్ర జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణకు సమరశీల పోరాటాలే శరణ్యం అని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను ఉపసంహరించుకునేలా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్ఎస్ పాండే, పి రాము, ఎస్కె అజ్గర్ పాషా, యం రాజా పాల్గొన్నారు. ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో శ్రీ రాష్ట్ర నాయకుడు ఎండీ చాంద్ పాషా, పిడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, కృష్ణవేణి, వెంకటి, కొమరయ్యా, శ్యామ్, అబ్దుల్లా, గణేష్, డి సంఘం ఆధ్వర్యంలో రాజ్ కిరణ్, మల్లేష్, రమేష్, విలాస్, ధర్మయ్య, రమేష్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు మేలు

## కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 01(జనంసాక్షి ):**ఉపాది హామీ పథకం ద్వారా రైతులు తమ వ్యవ్వసాయ క్షేత్రాలను సారవంతం చేసుకోవచ్చని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని సిర్పూర్ టి మండల కేంద్రంలో ఉపాది హామీ పథకం ద్వారా మంజూరైన చేపల చెరువును (ఫిష్ పాండ్ ) కూలీలు చేపట్టున్న పని ప్రదేశాన్ని జిల్లా గ్రామీనాభివృద్ధి శాఖ అధికారి దత్తారావుతో కలిసి కలెక్టర్ హరిత సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటలలోపే పనులు ముగించుకోవాలని వేడిగాలుల దృష్ట్యా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాది హామీ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ చేలను సారవంతంగా చేసుకోవచ్చున్నారు. రైతులు వ్యవసాయమే కాకుండా ప్రత్యామ్నాయ దిశగా ఆలోచించాలన్నారు. ఫిష్ పాండ్ ఏర్పాటులో చేపలు పెంచడం ద్వారా రైతులకు మరింత ఆర్థిక లబ్ది చేకూరుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఉపాది హామీ పథకం ద్వారా కులీలలో ఫిష్ పాండ్ పనులు చేసుకోవచ్చున్నారు. చేపల పెంపకమే కాకుండా నీటి మట్టాన్ని పెంచుకోవచ్చున్నారు. అధికారులు, కూలీల సంక్షేమ దృష్ట్యా పని ప్రదేశంలో నీడా, త్రాగు నీరు, వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కూలీలకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమములో సిర్పూర్ టి, ఎం పి డి ఓ, స్థానిక సర్పంచ్ ఉపాది హామీ సిబ్బంది, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# రికౌంటింగ్‌కు ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకోవాలి



**నిర్మల్ మే 1, జనం సాక్షి** ఇటీవల పదో తరగతి పరీక్షలకు సంబంధించిన ఫలితాలు వెలుబ డిన విద్యార్థులు తమ సమాధాన పత్రాల రికౌంటింగ్, రివెరిఫికేషన్ కొరకు మే 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. రికౌంటింగ్ కొరకు 500 రూపాయలు, రివెరిఫికేషన్ కొరకు 1000 రూపాయలు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెబ్సైట్ లోని ఆన్లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాలని సూచించారు. దరఖాస్తు ఫారం తో పాటు హాల్ టికెట్ జిరాక్స్ కాపీ ,కంప్యూటర్ మార్క్స్ మెమో లను జత చేసి, విద్యార్థులు స్వయంగా గానీ , సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా గాని వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. పోస్ట్ ద్వారా పంపిన దరఖాస్తులు స్వీకరించబడవని పేర్కొన్నారు.మరిన్ని విషయాలకు నిర్మల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ పరమేశ్వర్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# మే డే సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**నిర్మల్ మే 1 జనం సాక్షి:** ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో వారి సేవలు అమూల్యమని, పట్టణ ప్రజల ఆరోగ్యానికి వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు అభినందించారు. ఈ సందర్భంగా కార్మికులకు శాలువాలతో సత్కరించారు. నిత్యం కష్టపడి పని చేసే ఈ కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజం వారిని మరింత గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం న్యాయవాదులు ఎప్పుడు వారి వెంట ఉంటామని వారి హక్కులకు భంగంకలిగినప్పుడు ముందు వరుసలో ఉండీ వారి కోసం న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మట్టేరి రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ న్యాయవాది రాజురా సత్యం,న్యాయవాదులు బక్కశెట్టి కిషోర్,వెంకట్ మహేంద్ర వినయ్,షబ్బీర్ పాష,షేఖ్ ఖదీర్,రసమల్ల అశోక్ పాల్గొన్నారు.

## శ్రామికశక్తి అవార్డు అందుకోవడం సంతృప్తినిచ్చింది



గోవిందరావుపేట. మే (జనం సాక్షి ). 01.05.26. ప్రపంచకార్మిక దినోత్సవం సందర్భంగా శ్రామిక శక్తి అవార్డును అందుకోవడం వృత్తిరీత్యా సంతృప్తిని ఇచ్చిందని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ములుగు జిల్లా అధ్యక్షులు దండు రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రామచంద్రయ్య మీడియాతో మాట్లాడారు. ముందుగా మండల ప్రజలకు కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు హైదరాబాద్ గాంధీ భవన్ లో ఐ ఎన్ టి యు సి చైర్మన్ ప్రకాష్ గౌడ్ మరియు పిసిసి అధ్యక్షులు ముఖేష్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు ఐ ఎన్ టి యు సి 327 జనరల్ సెక్రెటరీ ఈ శ్రీధర్ ల చేతులమీదుగా ఈ శ్రమశక్తి అవార్డు అందుకోవడం బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. కష్టపడే వారిని ఐఎన్టియుసి ఎప్పుడు గుర్తిస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారంలో కూడా ఐఎన్టియుసి ముందుంటుందని అన్నారు. శ్రామికశక్తి అవార్డు అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఎల్లప్పుడూ పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా



బచ్చన్నపేట మే 1( జనం సాక్షి): ప్రపంచంలోనే పేదల పక్షాన కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసేది ఎర్రజెండా ఒకటే అని సిపిఐ మండల కార్యదర్శి బంటు పాండు అన్నారు.శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో మేడే సందర్భంగా జండా ఆవిష్కరించారు. ఆలింపురంలో బంటు పాండు. బచ్చన్నపేటలో సుద్దాల యాదగిరి. కొడవటూరు గ్రామంలో మల్లం రమేష్.నాగిరెడ్డిపల్లిలో పొన్నం బాలయ్య లు జెండాలు ఆవిష్కరించారు. కార్మికుల హక్కుల సాధనకై కృషి చేయాలని ఈ దినాన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా పరిగణించాలని బంటు పాండు అన్నారు. కార్మికుల హక్కుల పోరాటాలు త్యాగాలనుస్మరించుకునే దినమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బి ప్రతాపరెడ్డి. సీనియర్ నాయకులు దండుగుల ఐలయ్య. ఏఐటీయూసీ జిల్లా సభ్యుడు సుద్దాల యాదగిరి.పారుపల్లి కిష్టయ్య.పి బాలరాజు. రాపల్లి శాంతయ్య. మొదలవారు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ వైద్యుడిగా ధరావత్ రాంచంద్ నాయక్

### కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం



వరంగల్ ప్రతినిధి, మే 1 (జనం సాక్షి):ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మిక లోకానికి అత్యున్నత సేవలందిస్తూ పేద ప్రజల సంక్షేమమే తమ ధ్యేయంగా పనిచేస్తూ శ్రమజీవిని గౌరవిస్తూ సేవలందిస్తున్న డాక్టర్ రామ్ చంద్ర నాయక్ కు మేడే దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఘనంగా సన్మానించారు. మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కార్మికులకు అందిస్తున్న సేవలకు గాను ఉత్తమ అధికారులకు సంస్థలకు ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో నర్సంపేట పట్టణానికి చెందిన ధరావత్ రామచంద్రనాయక్ ఉత్తమ డాక్టర్ గా ఎంపికయ్యారు. వరంగల్ లో ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్ నాయక్ కు జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి పురస్కారంతోపాటు అవార్డును అందించి డాక్టర్ ఘనంగా సన్మానించారు. జిల్లా ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ రామచంద్రనాయక్ విధి నిర్వహణలో ప్రతి కార్మికుడికి సేవలు అందించాలన లక్ష్యంతో పనిచేస్తున్నారు. కార్మిక భీమా ఆసుపత్రి తోనే కాకుండా పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి నిరుపేదలకు గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ పేదల డాక్టర్ గా గుర్తింపు పొందారు. కార్మిక లోకానికి ప్రజలకు అందిస్తున్న సేవలకు గాను ఉత్తమ అవార్డు ఎంపిక రావడంతో పలువురు నాయకులు డాక్టర్లు డాక్టర్ రామచంద్ నాయకులు అభినందించారు. జిల్లాస్థాయిలో అవార్డు రావడం సంతోషంగా ఉందని డాక్టర్ రామచంద్రనాయక్ తెలిపారు.

# మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ హరిత



కౌటాల మే 01 జనం సాక్షి..రైతులు తాము పండించిన మక్కలను మార్కెట్ ఫెడ్ కు విక్రయించడం ద్వారా ప్రభుత్వశీ ప్రకటించిన మద్దతు ధరను పొందవచ్చని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం కౌటాల మండల కేంద్రంలోని వ్యవసాయ గిద్దంగి ఆవరణలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘం గురుదు పేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ ఎం ఎల్ సి దండె విఠల్, సిర్పూర్ శాసన సభ్యులు, పాల్వాయి హరీష్ బాబు, అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం. డేవిడ్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి సీజన్ లో ఎక్కువ మంది రైతులు మొక్క జొన్న పంటను సాగు చేశారన్నారు. రైతులు తాము పండించిన మొక్క జొన్న పంటను మార్కెట్ ఫెడ్ కు విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు.ఎం ఎల్. సి. దండె విఠల్, మాట్లాడుతూ ప్రభుత్వం మొక్క జొన్న పంటని మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని రైతులు తాము పండించిన పంటలను దళారులకు విక్రయించ కుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని అన్నారు. సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు, మాట్లాడుతూ ప్రభుత్వం కౌటాల మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరంగా వుందని తెలిపారు. ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో రైతులు మొక్క జొన్న పంటలను సాగు చేశారని రైతులు తాము పండించిన మొక్క జొన్న పంటను మార్క్ ఫెడ్ కు విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.వరి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి మండలంలోని సాండ్ గాం గ్రామంలో సెర్ప్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి జిల్లా ఎం. ఎల్. సి దండె, విఠల్ సిర్పూర్ ఎం ఎల్ ఎ పాల్వాయి హరీష్ బాబు ,అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం. డేవిడ్, తో కలిసి కలెక్టర్ హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. సన్న రకం వరి ధాన్యం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అందిస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమములో కాగజ్ నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ సుద్దాల దేవయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, ఏ పి యం వినేష్ రావు,ఐ కే పి సిబ్బంది సర్పంచులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి, మే 1, జనంసాక్షి పరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట, హాజీపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై పోచంపల్లి సతీష్



చిట్యాల, మే 01( జనం సాక్షి) :ఎండాకాలంలో ఉష్ణోగ్రత, తీవ్రంగా పెరిగిపోవడంతో, మండల ప్రజలు, రైతులు, అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ కోరారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటుతున్న క్రమంలో చిన్నపాటి నిర్లక్ష్యం ,భారీ ఆస్తి, ప్రాణ నష్టానికి దారితీస్తుంద న్నారు.పంట కోతలు, నూర్పిళ్ల కోసం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు యంత్రాలు వాడే సమయంలో సరైన నియమాలు పాటించాలి. మంటలను ఆర్పే సాధనాలు, ఇసుక, నీరు , తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పొలాల్లో చెత్తను, పంట వ్యర్థాలను కాల్చాల్సి వస్తే, తప్పనిసరిగా ఉదయం పూట మాత్రమే కాల్చాలి. ఆ సమయంలో రైతు స్వయంగా అక్కడే ఉండి, తగినంత నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. విద్యుత్ తీగలు వదులుగా ఉన్నా, నిప్పురవ్వలు వస్తున్నా వెంటనే విద్యుత్ శాఖకు , పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై సతీష్ కోరారు.

# మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి

### కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు ఉండొద్దు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఐడీఓసి కార్యాలయంలో మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, రవాణా, సహకార, పౌర సరఫరాలు, సంస్థ, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో మొక్కజొన్న కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో సుమారు 49175 హెక్టార్లలో మొక్కజొన్న సాగు జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 3274 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. మొత్తం 65,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు. మొక్కజొన్న కొనుగోలుకు జిల్లాలో 7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు తక్కువగా ఉండటంపై కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదాం, హమాలీలు, రవాణా సమస్యలు ఉన్నట్లు గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా కొనుగోలు చేసిన మొక్కజొన్నను నిల్వ చేసేందుకు జిన్నింగ్ మిల్లులు తదితర గోదాంల సామర్థ్యంపై పూర్తి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం మండలాల వారిగా తహసీల్దారుల నుంచి నివేదికలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం మొక్కజొన్న ఉత్పత్తి అధికంగా వచ్చిన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మార్క్ ఫెడ్ డిఎం శ్రీదేవి, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,ఆర్టీవో సందాని, సహకార అధికారి వాలియానాయక్, పౌర సరఫరాల డిఎం రాములు, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్ వ్యవసాయ అధికారి బాబురావు, చిట్యాల మార్కెట్ కమిటి చైర్మన్ గుమ్మడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తే ప్రభుత్వం ఊరుకోదు

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** కార్మికుల హక్కులను కాలరాస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మిక, ఉపాధి, కర్మాగారాల శిక్షణ శాఖ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ కార్మికులకు 8 గంటలు పని గంటలు ఉండాలని రాజ్యాంగంలో పొందుపరచినట్లు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్మికులచే వెట్టి చాకిరి చేపించే వ్యవస్థలపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా వ్యవహరిస్తుందని, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మెగా ఏజెన్సీ 140 మంది కార్మికులు చేయాల్సిన పనులను 70 మందితో పనులు నిర్వహిస్తున్నదని, దీనిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే, అధిక పని భారం మోపే అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని సూచించారు. కార్మికులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మే డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. కార్మికుల కృషితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఎన్నో త్యాగాల ఫలితంగా ఈ హక్కులు సాధ్యమయ్యాయని కొనియాడారు. ఎందరో కార్మికులు తమ జీవితాలను త్యాగం చేసారని, కార్మికులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. సింగరేణి, జెన్కో వంటి పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. చట్ట ప్రకారం అన్ని చర్యలు అమలు చ్తున్నామని, ఎటువంటి సమస్యలు ఉన్నా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. "డిగ్నిటీ ఆఫ్ లేబర్ ఈజ్ యువర్ రైట్" అని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఏటీసీలో షార్ట్ టర్మ్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఉత్తమ ఉద్యోగులు గా ఎంపిక చేయబడిన సింగరేణి ఏజిఎం ఎర్రన్న కు ఉత్తమ ఉద్యోగి, ఏటీసి ఏటిఓ అభినవ్ కు అలాగే ఉత్తమ మేనేజ్మెంట్ క్రింద లక్ష్మి నరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ చిట్యాల రైస్ మిల్లు యజమాని వినయ్ కుమార్ ను ప్రశంషా పత్రం శాలువాతో సత్కరించారు. అలాగే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, కార్మిక శాఖ అధికారి వినోద, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఐటీఐ ప్రిన్సిపాల్ జుమ్లా నాయక్, సింగరేణి ఏజీఎం ఎర్రన్నతో పాటు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, వెంకటేశ్వర్లు, సతీష్, ఐఎన్టీయుసి జిల్లా కార్యదర్శి మధుకర్ రెడ్డి, క్యాతం సతీష్, కోలా శ్యామ్‌వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై జిల్లా సి టీం ఆధ్వర్యంలో అవగాహన




**మహదేవపూర్ మే 1 (జనంసాక్షి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు మహదేవపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భూపాల్ పల్లి జిల్లా సిటీం ఆధ్వర్యంలో మహిళల భద్రత కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హసీనాభాను అక్బర్ ఖాన్ వార్డు సభ్యులతో పాటుతో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, లింగ సమానత్వం, బాలల రక్షణ ,పీతృ స్వామ్యం, మహిళలపై వివక్ష, హింసాత్మక చర్యలు, సైబర్ నేరాలు, సైబర్ బుల్లియింగ్, వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మహిళలు పిల్లల భద్ర కోసం సి టీం సేవలను వినియోగించుకోవాలని ఎస్సై మహమ్మద్ ఫజల్ సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాసనభాను అక్బర్ ఖాన్ వార్డు సభ్యులు చీర్లవంచ చంద్రశేఖర్ . నాయిాముద్దీన్ గడ్డం స్వామి కార్యదర్శి కల్పన లింగాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ



**శాయంపేట, మే 1 (జనం సాక్షి)** 2025 -26 సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద కోడెపాక యందు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఏడుకొండ శివతేజ అక్షయ , రాపర్తి చైత్ర ,జున్ను రామ్ చరణ్ , జక్కుల విశ్వతేజ , మాందాటి అక్షయ ,పిట్టల శివకృష్ణ , వరుణ్ చారి వీరందరికీ గ్రామ సర్పంచ్ దీనా ప్రభాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల యాజమాన్యం కమిటీ ఆధ్వర్యంలో సన్మానశీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ దిన ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ,అలాగే 100% ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉందని విద్యార్థుల యొక్క కృషిని కొనియాడారు. విద్యార్థులు కష్టపడి -ఇష్టపడి చదివితేనే ఉన్నత ఫలితాలు సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలోతు సారయ్య నాయక్ , ఉపాధ్యాయులు పి. చంద్రయ్య , వి. సారంగపాణి ,ఎండి. అక్బర్ , పంచాయతీ కార్యదర్శి సునీల్ , ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ ప్రతినిధ,మే 01(జనంసాక్షి):** కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో లి99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోలి భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు - 2026 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ఆరంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఓ కుమారస్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓ ఆధ్వర్యంలో బాలల భద్రత రక్షణ పై ర్యాలీ

**మహదేవపూర్ మే 1 (జనంసాక్షి)** ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా మహదేవపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఐతరాధికా ఆధ్వర్యంలో బాల భరోసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరు సంవత్సరాల లోపు పిల్లల అభివృద్ధి మహిళ లోపాలు గల పిల్లలకు ఆర్బిఎస్కే డాక్టర్ల బృందం సే వైద్య పరీక్షలు చేయడం జరిగింది. ప్రాజెక్టు పరిధిలోని పిల్లలకు వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని సిడిపిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి డాక్టర్ సుజాత దీప్తి ఫార్మసిస్ట్ సుమన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి నాగరాణి వీణ నిహారిక. హిమ బిందు. పోషణ అభినయ్ బీసీ సప్న అంగన్వాడీ టీచర్లు. ఆశ వర్కర్లు. పిల్లలు పాల్గొన్నారు.



# ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలు



**తాండూర్, మే 01( జనం సాక్షి)** ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా తాండూర్ మండల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా అధ్యక్షతన ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలు,ఈ కార్యక్రమంలో చికాకు పోరాటంలో ప్రాణాలొడ్డిన కార్మిక నాయకులకు కార్మికులకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రీ బస్సు వల్ల చనిపోయిన ఆటో డ్రైవర్ల అందరికీ నివాళులర్పించి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మొహమ్మద్ మహమ్మద్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నో కార్మిక చట్టాల కోసం 18 గంటలను 8 పని గంటలు తగ్గించడం కోసం ఎంతోమంది కార్మిక నాయకులు కార్మికులు వల ఆత్మబలిదాన్నికి వారి రక్తం మడుగులో తడిసిన గుడ్డను జెండాగా చేసుకుని జరుపుకునే పండగ ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే కాబట్టి సంవత్సరానికి ఒకరోజు కచ్చితంగా వారిని స్మరించుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉంది కాబట్టి మన హక్కుల సాధన కోసం మన ఐకమత్యంగా పోరాడి హక్కుల సాధన కోసం బి ఆర్ టి యు ఆధ్వర్యంలో అనునిత్యం కార్మికుల కోసం పోరాడుతూ మన హక్కుల సాధనలో ముందుం టనాని తెలియజేశారు ఇదే కార్యక్రమంలో ముద్దం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచిన ఆటో డ్రైవర్లను వారి బతుకులు ఆగం చేశారని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మిక గురించి ఆలోచించకపోతే రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో ఆటో డ్రైవర్ల ఆగ్రహానికి బలవక తప్పదని తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల 50 వేల మందికి న్యాయం చేయడం చేతకాన 45,000 మంది ఆర్టీసీ కార్మికులకు మాత్రం సంక్షేమం పుడుతూ పాటు రెండు రోజుల సమ్మెలో పాల్గొని ఒక ప్రాణాల్ని నష్టపోయిన ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో విలీనం చేశారని ఇప్పటివరకు దాదాపు 200 మంది ఆటో కార్మికులు చనిపోయిన కనీసం వారిని పరామర్శించబోగా ఆటో కార్మికుల ఊసు వెతడం లేదని గౌరవనీయులు ముఖ్యమంత్రి వారు ఇప్పటికైనా ఆటో కార్మికుల పైన దృష్టి సారించాలని అన్నారు.

## ఎనిమిది గంటల పోరు' నుంచి హక్కుల సాధన వరకు

## ముధోల్‌లో ఘనంగా మే డే వేడుకలు



**ముధోల్, మే 01(జనం సాక్షి)**ముధోల్ పట్టణంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కొత్త బస్టాండ్ వద్ద మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆ సంఘం అధ్యక్షులు ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా చికాగో నగరంలో కార్మికులు చేసిన రక్త తర్పణం ఫలితంగానే నేడు 8 గంటల పని హక్కు సాధ్యమైందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం పని గంటలు పెంచి, కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధంగా చట్టాలు తెస్తోందని విమర్శించారు. "కార్మికులంతా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా పోరాడితేనే హక్కులను కాపాడుకోగలం, సమస్యలను పరిష్కరించుకోగలం" అని పలువురు పిలుపునిచ్చారు. కార్మిక సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం లింగన్న,బొగ్గుల హన్మండ్లు, నాగేష్, వెంకటేష్, రవి, సంతోష్, బాబు, రాములు తదితర కార్మికులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే దినోత్సవం



**ఖానాపూర్ మే 01 (జనం సాక్షి)**140వ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య మాట్లాడారు. పెట్టుబడిదారుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే అని అన్నారు. ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు జక్కుల రాజన్న, టి యు సి ఐ పట్టణ నాయకుడు అభి, సీతారాం, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో పోరాడుదాం



**తాండూర్,మే 01( జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని మాదారం గ్రామపంచాయతీ ఏఐటియుసి ఆఫీస్ లో ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు మొగిలి ఆధ్వర్యంలో మే డే సంబరాలు జరిగాయి, ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు చికాగో ఎగిరిన పోరు జెండా ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్ల్ మార్క్స్ ఇచ్చిన నినాదం ప్రపంచ కార్మికులను ఉత్తేజ పరిచే పోరాటంలోకి మరింత ముందుకు నడిపించింది 1886 కు ముందు ప్రపంచవ్యాప్తంగా 18 , గంటలు, 16 గంటల పని విధానాలు అమలులో ఉండేది యజమానులు కార్మికులు శ్రమను దోచుకునేవారు, ఈ దోపిడీ విధానం పోవాలంటే ప్రపంచ కార్మికులు అన్ని దేశాల్లో పోరాటాలు మొదలుపెట్టారు, అమెరికా దేశంలో చికాగో నగరంలోని గడీలలో కార్ఖానాల్లో పనిచేసే కార్మికులు తమకు పనికి తగ్గ వేతనం కావాలంటూ ధర్నా మొదలుపెట్టారు, ఈ నేపథ్యంలో అక్కడ యజమానులు భూస్వాములు కలసి కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వకుండా వారిని పొట్టన పెట్టుకున్నారు, వందలాది మంది కార్మికులను అక్కడే భూస్వాములు చంపివేశారు, ఆ రక్తపు మడుగులోంచి కార్మికుల్లో ఒకరు రక్తంతో తడిసిన తన చేతి రుమాలును తీసి కార్మిక జెండాగా పైకి ఎగురవేశారు, ఆనాటి నుంచి మే 1, నుంచి 8 గంటల పని విధానం అమల్లోకి వచ్చింది, మే డే రోజంటేనే కార్మికుల పండుగ అన్ని వర్గాల కార్మికులు ఎంతోఉత్స వాళ్లను జరుపుకుంటారు, కార్మిక ఉద్యమంలో కార్మికుల హక్కులను నెరవేర్చే క్రమంలో ప్రాణాలను కోల్పోయిన అమరులను తలుచుకొని వారి జ్ఞాపకాలను పంచుకుంటారనీ మే డే విశిష్టతను కొనియాడారు,దేశంలో ఇటీవల కాలంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పది గంటల పని దినాన్ని అమలు చేస్తామన్నదని నిన్న పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను హరించి వేశారని, దేశవ్యాప్తంగా ఉన్న సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికులు ఐక్యమై కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించిన రోజునే కార్మికుల నిజమైన మేడే అని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్, పట్టి పోషం, కొంకా అశోక్ మరియు సింగరేణి కార్మికులు,మాజీ కార్మికులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, మే 01( జనం సాక్షి):** దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని దూత్ పల్లి, ఒడితల, గోపాలపురం, చల్లగరిగ, (మొక్కజొన్న) నవాబుపేట, జడల్ పేట, నైన్ పాక, అందుకు తండా గ్రామాలలో పిఏసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళాలకు విక్రయించి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు అదనంగా సన్న రకాలకు 500 బోనస్ను అందిస్తుంది. గ్రేడ్ ఏ రకం క్వింటల్ వారి ధాన్యానికి 2389 అదే విధంగా సాధారణ రకానికి 2369 అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నాణ్యమైన ధాన్యాన్ని అందించి మద్దతు ధరతో పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వసంతరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా నాయకులు మధువంశీకృష్ణ, దొడ్డికిష్టయ్య, చిలుకల రాయకుమురు, బుర్ర శ్రీనివాస్, గడ్డం కొమురయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్, అల్ల కొండ కుమార్,దబ్బేట అనిల్ కుమార్, అల్లం రాజు, తిరుపతి, నరసింహారావు, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# జనాగ్రహ సభను విజయవంతం చేయాలి

## కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

## సత్యం కన్వెన్షన్ హాల్లో విలేకరుల సమావేశం

**వరంగల్ ఈస్ట్, మే 01(జనం సాక్షి)**ఈ నెల 10న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే జనాగ్రహ సభను విజయవంతం చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే కె.వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శుక్రవారం వరంగల్లోని సత్యం కన్వెన్షన్ హాల్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంటా రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మూడవసారి దేశ ప్రధానిగా అయిన తర్వాత నరేంద్ర మోడీ తెలంగాణలోని హైదరాబాదుకు మొదటిసారి వస్తున్నారని , సుమారు 7000 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు అడ్డుకున్నారని మహిళలోకమంతా వారి మీద ఆగ్రహంతో ఉన్నట్లు తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రధాని మోడీ ఆలోచించాలని మహిళలకు చట్టసభలలో అవకాశాలిచ్చి వారిని ప్రోత్సహించాలనుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలను కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు నిర్వీర్యం చేశాయని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ అన్ని వర్గాలను బిజెపి అభివృద్ధి వైపు తీసుకెళ్తుంది అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనా గ్రహ సభను విజయవంతం చేయడానికి లక్షలాదిగా తరలిరవాలని కోరారు. 16వ ఆర్థిక సంఘం నుండి రాష్ట్రానికి ఎన్నో నిధులు వస్తున్నాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో దశమంత రెడ్డి, ఎడ్ల అశోక్ రెడ్డి, కొండేటి శ్రీధర్, బాకం హరిశంకర్, రత్నం సతీష్, కుసుమ సతీష్, మల్లాడి తిరుపతిరెడ్డి, బన్న ప్రభాకర్, వన్నాల వెంకటరమణ, పుల్లారావు, చాడ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో పెట్రేగి పోతున్న అధిక వడ్డీ వ్యాపారం



**నూగూర్ వెంకటాపురం మే 1(జనం సాక్షి ):-**వెంకటాపురం వాజేడు మండలాల వ్యాప్తంగా వడ్డీ వ్యాపారులు చేస్తూ వేలాదిమంది ఆదివాసి పేద ప్రజలను జలగల్లగా పట్టి రక్తం పిండి నడ్డి విరుస్తున్నారనీ గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అధిక వడ్డీ నియంత్రణ చేయాలని కోరుతూ,శుక్రవారం వెంకటాపురం మండల తాసిల్దార్ ఎం వేణుగోపాల్ కి మెమొరాండం అందజేశారు . అనంతరం తాసిల్దార్ కి వివరిస్తూ ఆదివాసీ గూడెల్లో పలుచోట్ల వారం వారం, నెల నెలా ఫైనాన్స్ వ్యాపార దందా చేస్తూ.అధిక వడ్డీ వసూలు చేస్తున్నారనిఅన్నారు.మండలంలో అక్రమ సంపాదన మూడు పువ్వులు..ఆరు కాయలుగా సాగుతుందని అన్నారు.ఎలాంటి అనుమతి లేకుండానే ప్రతి వారం కొందరు ఆంధ్ర నుండి వచ్చి గ్రామాల్లోని ఆదివాసీ చిరు వ్యాపారులను అడ్డాగా చేసుకొని వారి ఆవాసాలనే ఆసరాగా మలుచుకొని వడ్డీ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు.ఆంధ్ర ప్రాంతం నుండి కొందరు ఇక్కడ ఏజెంట్లతో వడ్డీ వ్యాపారం దీర్ఘకాలికశీ గా కొనసాగిస్తున్నారనీ మండిపడ్డారు.ఏజెన్సీలో ఎలాంటి వ్యాపారం చేయాలన్న 1/70 చట్టానికి లోబడి ఉండాలన్న నిబంధనలు ఉన్నాయని.అధిక వడ్డీ నియంత్రణ చట్టం 1978,అదేవిధంగా మనీ లాండరింగ్ చట్టాలను తుంగలో తొక్కుతూ ఆదివాసీ అమాయకుల రక్తం పీల్చే విధంగా ఏజెన్సీలో వడ్డీ వ్యాపారులు పేట్రేగిపోతున్నారని మండిపడ్డారు.ఎలాంటి అనుమతులు లేకుండా అధిక వడ్డీ ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్న వ్యక్తుల చర్యలు తీసుకోవాలని మండల తాసిల్దార్ని కోరారు.లేని పక్షంలో ఆదివాసి గూడాల నుండి ఫైనాన్స్ వ్యాపారులని తరిమికొట్టే రోజు వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ ఉన్నారు.

# పేదల సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యం

## బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్



**బెల్లంపల్లి, మే 1, (జనంసాక్షి)**పేదల సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యమని బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ అన్నారు. శుక్రవారం ఆమె బెల్లంపల్లి పట్టణంలోని 29వ వార్డులో లావణ్య - చుక్కయ్య దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్నారు. లావణ్య - చుక్కయ్య ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ప్రభుత్వం నుంచి మంజూరైన అయిదు లక్షల ఆర్థిక సాయంతో గృహ నిర్మాణం పూర్తి చేశారు. గృహప్రవేశానికి చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని దంపతులకు నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. లబ్ధిదారు దంపతులు చైర్పర్సన్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోందని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని విమర్శిస్తూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, కౌన్సిలర్ మేడి పున్నంచంద్రు, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా మేడే ఉత్సవాలు: అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్



**మహబూబాబాద్ ప్రతినిధి, మే 01 (జనం సాక్షి):**జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె. అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేసి, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులు వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే డే వేడుకలను ఘనంగానిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం పలు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అదేవిధంగా మే 2 నుండి 10 వరకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో మే డే వారోత్సవాలు నిర్వహిస్తూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల కార్మికులపై వచ్చిన ఫిర్యాదులకు తక్షణమే స్పందిస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా ఉత్తమ బోధకుడిగా శ్రీకాంత్ (శిక్షణ శాఖ), ఉత్తమ కర్మాగారంగా ఎన్కే ఆగ్రో ఎక్స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, అలాగే బాల కార్మికత్వం నుంచి రక్షించబడి తిరిగి విద్యను కొనసాగిస్తున్న ఒక బాలుడిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ ఓ. రమేష్, లేబర్ అధికారి క్రాంతి, జిల్లా ఉపాధి అధికారి టి. రజిత, సి.డబ్ల్యు.సి చైర్మెన్ నాగావాణి, పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఐటిఐ ప్రిన్సిపల్ బాబు తదితర అధికారులు, కళాకారులు, కార్మిక సోదర సోదరీమణులు మరియు కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఘనపూర్లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతం



**నెన్నెల్,మే1 (జనం సాక్షి)**నెన్నెల్, మండలం ఘనపూర్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి మండలం, మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా. యు. స్రవంతి, ఉద్యాన శాస్త్రవేత్త క్లస్టర్ ఇంచార్జ్గా పాల్గొని రైతులకు యూరియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల వైవిధ్యీకరణ, ఖరీఫ్కు అనుకూలమైన వరి రకాల ఎంపిక, నీటి నిర్వహణ వంటి ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే సహజ వ్యవసాయం ప్రాముఖ్యతపై రైతులను చైతన్యపరిచారు.వ్యవసాయ అధికారి సృజన, వ్యవసాయ విస్తరణ అధికారి షైనీ, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కార్యక్రమంలో పాల్గొని రైతులతో పరస్పర చర్చలు జరిపారు.ఈ కార్యక్రమంలో మొత్తం 57 మంది రైతులు పాల్గొని శాస్త్రవేత్తల సూచనలు తెలుసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతుల అభ్యున్నతికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో జామాయిల్ పంట దగ్ధం

**చిట్యాల, మే 01( జనం సాక్షి ):**ప్రమా దవశాత్తు చేనులో ఉన్న విద్యుత్ తీగలు తగిలి మంటలు అంటుకొని జామా యిల్ తోట దగ్ధ మైన ఘటన శుక్రవారం మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో జరిగింది . గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉ న్నాయి.గుంటూరు పల్లి గ్రామానికి చెందిన కడియాల వెంకయ్య అనే రైతు తిరుమలాపూర్ గ్రామ శివారులో తనకున్న రెండు ఎకరాలలో జామాయిల్ తోట నాటాడు. కరెంట్ షాక్ తో విద్యుత్ వైర్లు తెగిపడి వైర్లు అంటుకొని జా మాయిల్ దహనమైంది. పక్క నే ఉన్న మొక్కజొన్న చొప్ప కాలిపోయింది. సమాచారం అందు కున్న స్థానిక ఎస్సై పోచంపల్లి సతీష్ , తిరుమలా పూర్ సర్పంచ్ జన్నె సురేష్ లు .కానిస్టేబుల్ నాగరాజ్,సందీప్,, రైతులు కలిసి మంటలను ఆర్పి వేశా రు. సంఘ టనస్థలిని ట్రాన్స్కో ఏ ఈ చంద్రశేఖర్ ,లైన్ మెన్ సందర్శించి ప్రమాదం పై ఆరా తీశారు.ఈ ఘటనలో సుమారు లక్ష ఆస్తి నష్టం జరిగినట్టు బాధిత రైతు తెలిపారు.



# ఆదర్శ విద్యార్థిని సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

## ఎస్సెస్సీలో జిల్లా టాపర్ గా నిలవడం పట్ల అభినందన

## అటవీ ప్రాంతంలో ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శ పాఠశాల

## జిల్లాలో కాటారం మండలానికి వన్నెతెచ్చిన మనోజ్ఞ



**కాటారం మే1 (జనం సాక్షి) :** ఎస్సెస్సీ ఫలితాల్లో 590 మార్కులతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టాపర్ గా నిలిచిన మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థిని మనోజ్ఞను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ధన్వాడలో శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం పట్ల అభినందించి, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థినికి ఉత్తమ విద్యను అందించిన ఆదర్శ హైస్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ఉపాధ్యాయులను, విద్యార్థిని తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదర్శ విద్యార్థిని మనోజ్ఞను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తదితరులు అభినందించి షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

# గ్రామాభివృద్ధి కి దాతలు ముందుకు రావాలి

**బచ్చన్నపేట ఏపీలో 1( జనం సాక్షి):** బచ్చన్నపేట గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలతోపాటు దాతలు కూడా తోడ్పాటు అందించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచి అల్వాల నర్సింగరావు అన్నారు. బచ్చన్నపేట గ్రామపంచాయతీకి 15 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్ ను గ్రామానికి చెందిన శేషత్వం అనసూయ జ్ఞాపకార్థం దాత విశ్రాంత ఉపాధ్యాయులు శేషత్వం ఆంజనేయులు వితరణగా అందించారు. వాటర్ ప్యూరిఫైయర్ ను దాత ఆంజనేయులు తో కలిసి సర్పంచి నర్సింగరావు శుక్రవారం ప్రారంభించి మాట్లాడుతూ బచ్చన్నపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి గ్రామానికి చెందిన ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారంతా తోడ్పాటునందించాలని కోరారు. గ్రామపంచాయతీలో సిబ్బందితోపాటు పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు కూడా ఇకనుంచి శుద్ధమైన తాగునీరు అంద నుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



# 7న తుమ్మిడిహెట్టికి సీఎం రేవంత్ రెడ్డి

- బ్యారేజ్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించనున్న సీఎం
- ప్రజా ప్రతి నిధులతో స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కౌటాల మే 01 (జనంసాక్షి) :** తుమ్మిడిహెట్టి సమీపంలోని ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గ్రావిటీతో ఎల్లంపల్లి ప్రాజె క్టుకు 100 టీఎంసీల నీటిని తరలించాలని ప్రణాళిక లు సిద్ధం చేస్తోంది. బరాజ్ ఎత్తు పెంపుపై మహారాష్ట్రను ఒప్పించాలని యోచిస్తోంది. ఈ నేప థ్యంలోనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు పనుల పునరుద్ధరణపై సమీక్షించారు. ఈ నెల 7న తుమ్మిడిహెట్టిలో సీఎం రేవంత్రెడ్డి స్వయంగా పర్యటించి ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో శు క్రవారం ఎస్పీ నితికా పంత్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల యం ఎల్ సి దండె విఠల్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం డెవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో బరాజ్ నిర్మాణం ద్వారా ఎన్ని టి యం సి, ల నీరు లబ్యమవుతుందని , ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందించవచ్చుని, ఎన్ని ఎకరాల భూమి ముంపునకు గురౌతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో కాగజ్ నగర్ డి. ఎస్. పి. వహీదుద్దీన్, కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య, తహసీల్దార్ ప్రమోద్, ఎం. పి. డి. ఓ. ప్రసాద్, నీటిపారుదల శాఖ అధికారులు, స్థానికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులను ఆదుకుంటాం

ఎకరానికి సుమారు 80 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, ఇది అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బిడ్డగా వారి బాధ తనకు తెలుసని, జిల్లాలో వరుసగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులు ఇప్పటికే పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదికలు పంపారని, త్వరితగతిన పరిహారం అందేలా తాను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రిని, సంబంధిత మంత్రులను కలిసి వివరిస్తానని పేర్కొన్నారు. బాధితులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీదేవి, సర్పంచులు గంగామణి సత్యనారాయణ, మారుతి, స్థానిక నాయకులు వడ్డం నాగేష్, వైద్యనాథ్, రెవెన్యూ అధికారులు, బాధిత రైతులు, గ్రామస్థులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోము భీమరెడ్డి



**లక్ష్మణచందా, మే1, (జనం సాక్షి) :** మండలంలోని రాచాపూర్, ధర్మారం గ్రామాలలో శుక్రవారం రోజున వరి కొనుగోలు కేంద్రాలను నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమిరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతుల పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వమే ఏర్పాటు చేసిన మద్దతు ధరకు విక్రయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ బూసి ముత్యం, వ్యవసాయ అధికారి నాగరాజు, ఏపీఎం నారాయణ రెడ్డి, నాయకులు మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, వద్యల్ సర్పంచ్ పసుపుల నరేష్, మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, మాజీ ఎంపిటిసి బుర్రి భూమన్న, మరియు పెద్దోళ్ల పోశెట్టి, బన్నెబోయిన పోశెట్టి, ఆవుల సుధీర్, గుండారపు రాకేష్,ముజ్జిగ చిన్నయ్య, ఏఈఓ మౌనిక, సి ఎ మౌనిక మరియు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో వానరాల బెడద

విమర్శలు పట్టణంలో గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే ప్రజల ప్రాణ, ఆర్థిక నష్టాలకు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ టౌన్ (జనంసాక్షి) :** ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోరంచు శ్రీకాంత్ రెడ్డిని తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం జీవోను జారీ చేసింది. మార్కెట్ కమిటీ 4వ వ్యవస్థాపనలో భాగంగా చైర్మన్ పదవిని ఓసీ (జనరల్)కు కేటాయించగా, బోరంచు శ్రీకాంత్ రెడ్డిని చైర్‌పర్సన్‌గా నియమించారు. అలాగే తన్వీర్ అహ్మద్‌ను వైస్ చైర్మన్‌గా, రవుల సోమన్న, కుర్సింగ మోతీబాయిని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కొనసాగనుంది.రైతుబిడ్డగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా రెండు దశాబ్దాలుగా ప్రజా సేవలో ఉన్న తనకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల బోరంచు శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.రైతుల సంక్షేమం,మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## అయిట్ల సుదర్శన్ కి మాజీ మంత్రి చిరు సన్మానం



**లక్ష్మణ చాంద, మే 01,(జనం సాక్షి) :** మండలంలోని గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన చామన్ పెల్లి గ్రామానికి చెందిన అయిట్ల సుదర్శన్ ను మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తన నివాసంలో అభినందించి శాలువాతో సత్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు కొనసాగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, బోరిగాం సర్పంచ్ అర్జున్ రెడ్డి, వద్యాల్ తండా సర్పంచ్‌పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం



**పెంచికల్‌పేట్, మే 1(జనంసాక్షి) :** ఇటీవల వెలువడిన పదవ తరగతి, ఫలితాల్లో, పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులను సర్పంచ్ భక్తు. రాంచందర్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నతమైన భవిష్యత్ లో మంచి స్థాయికి ఎదిగి తమ తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకోరావాలని, అయన అన్నారు.విద్య, గ్రామ అభివృద్ధి కి ఎంతగానో కీలకమని, విద్య భవిష్యత్ కు పునాదని అయన అన్నారు. ఇటువంటి సన్మాన కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింతగా ఉత్తేజాన్ని కలిగించి,మంచి ఫలితాలను సాధించడానికి అస్కరం ఉంటుందని ఆయన అన్నారు. ఎల్కపల్లి గ్రామంలో, అత్యధిక మార్కులు సాధించిన వారిలో లొంకరి జగదీష్ 579, ఘణపురం ఆదర్శ్ 556, రితిక బిస్వాస్ 549, పోతుగంటి కార్తీక్ 548, అజ్మీరా శ్రావణి 527, జునగారి సాయికృష్ణ 526, జునగారి సాయి వర్షిత్ 519, భక్తు రవిచంద్ర 519, దుగుంట సంజన 509, లను అత్యధిక మార్కులు సాధించి నందుకు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, నాయకులు అభినందించారు.

## అగ్నికి ఆహుతైన మొక్క జొన్న పంట

- రెండు లక్షలకు పైగా నష్టం



**ఖానాపూర్ మే 01 (జనం సాక్షి) :** మండలంలోని చందునాయక్ తండాలో శుక్రవారం సాయంత్రం కౌలు రైతు గుగ్లావత్ సురేష్ కు చెందిన రెండు ఎకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతైంది. శుక్రవారం పంటను కోసి కుప్ప వేస్తున్న సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగి పంట బూడిదైంది. మంటలు అర్పేందుకు చుట్టు పక్కల రైతులు తమ తోటలో గల మోటార్లను తెచ్చి బావుల ద్వారా నీళ్లు పోశారు. అయిన మంటలు అదుపు కాలేదని బాధిత రైతు వాపోయాడు. రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని పంట వేసుకున్నానని, చేతికి వచ్చే సమయంలో ఇలా జరిగిందని కన్నీటి పర్యంతం అయ్యాడు. దాదాపు రూ.2 లక్షలకు పైగా నష్టం జరిగిందని, కరెంట్ తీగలకు మంటలు వచ్చి ఇలా అయిందని, వారం రోజుల్లో పంటను అమ్ముకుని అప్పులు తీర్చుకుందామని ఆశపడినట్లు రైతు సురేష్ చెప్పాడు. పేద రైతుకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## విద్యార్థినికి సన్మానం



**ఖానాపూర్ మే 01 (జనం సాక్షి) :** ఇటీవల విలువల వెలువడిన 10వ తరగతి ఫలితాలలో ఉర్దూ మీడియం లో జిల్లా స్థాయి మార్కులు సాధించిన పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన విద్యార్థిని మాదిహాను స్థానిక న్యాయవాదులు శాలువాతో సత్కరించారు. శుక్రవారం సుభాష్ నగర్ లో విద్యార్థిని సన్మానించిన సందర్భంగా న్యాయవాదులు మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి 555 మార్కులు సాధించిన మదీహా భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజిపి ఆసిఫ్ అలీ, న్యాయవాదులు షబ్బీర్ పాషా, షేక్ ఖదీర్, రాసమల్ల అశోక్ పాల్గొన్నారు.

## కిర్గుల్(బి)లో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బాసర, మే 01 (జనం సాక్షి) :** బాసర మండలం కిర్గుల్(బి) గ్రామంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ తినేట్ల సరోజన రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రైతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో అత్యధిక శాతం రైతులు మొక్కజొన్న పంటనే సాగు చేస్తున్నందున, రైతులకు దళారుల బెడద లేకుండా ప్రభుత్వ మద్దతు ధర అందించాలనే సంకల్పంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తో పాటు జిల్లా ఉన్నత అధికారులతో చర్చించగా, వారు తక్షణమే స్పందించి గ్రామంలోనే కొనుగోలు కేంద్రం మంజూరు చేశారని ఆమె వివరించారు.

సర్పంచ్ తినేట్ల సరోజన రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోనే క్వింటాల్ మక్కలకు రూ.2400 మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు ఎలాంటి మోసాలకు గురికాకుండా, గింజ కూడా వృథా కాకుండా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, మన ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో గ్రామానికే కేంద్రం తెచ్చుకున్నాం. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా మే డే వేడుకలు



● పాల్గొన్న మేయర్ సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి,

హనుమకొండ, ప్రతినిధి మే 1 (జనం సాక్షి) : దేశ నిర్మాణానికి కార్మికులు కనపడని మూల స్తంభాలంటూ గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కార్మిక ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఉప కార్మిక కమిషనర్ వినీత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి సంబంధించిన కార్మిక శాఖ కార్యకలాపాల బుక్‌లెట్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, కార్మికుల హక్కులు, భద్రతను కాపాడటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల ఉద్యమాల ఫలితంగానే సమాన పనికి సమాన వేతనం వంటి హక్కులు సాధ్యమయ్యాయని అన్నారు. ఐటీఐ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకొని ఆధునిక సాంకేతికతను అలవరుచుకోవాలని సూచించారు. నైపుణ్యాల ద్వారానే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. సందర్భంగా కార్మికులకు బీమా చెక్కులు, ఐటీఐ షార్ట్ టర్మ్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను మేయర్, కలెక్టర్, అదనపు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, బాయిలర్ విభాగ అధికారి నరేష్, సహాయ కార్మిక అధికారులు వినోద్ కుమార్, చాణక్య, రజిత, ఇతర అధికారులు, ఐటీఐ విద్యార్థులు, కార్మికులు పాల్గొన్నారు

# లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

**నెక్కొండ, మే 1 ( జనం సాక్షి):** నెక్కొండ మండలం కేంద్రలోని పనికర గ్రామంలో వెలసిన ప్రాచీన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవానికి పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. సాయంత్రం గ్రామస్తులు సంప్రదాయ ఎడ్ల బండ్లతో గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామివారికి విశేష సేవలు సమర్పించారు. అనంతరం రాత్రివేళ స్వామివారిని గ్రామ వీధులలో ఘనంగా ఊరేగించగా, భక్తులు హారతులు పట్టి భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది.



# లక్ష్మణచాందలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**లక్ష్మణ చాంద, మే 01 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు సెంటర్ ను గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అడ్వల పద్మ రమేష్ , మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, ఉప సర్పంచ్ లక్కల వర్షా రవి,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గుడ్ల రంజిత్, మాజీ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్, రైతు సోదరులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు

# ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట, మే 01( జనం సాక్షి):** చెన్నారావుపేట మండల ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు.గౌరవ అధ్యక్షులుగా బుర్రి యాదగిరి, వీరమల్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులుగా లింగాల సూరయ్య, ఉపాధ్యక్షులుగా రాకం దేవేందర్, కార్యదర్శిగా అంబాల క్రాంతికుమార్, సలహాదారులుగా మహమ్మద్ జానిమియా, రహ్మతుల్లా, కడ్దూరి విజేందర్, జిల్లా కమిటీ మెంబెర్ గా గుండం రామకృష్ణ, కమిటీ సభ్యులుగా తాటికొండ కోటి, బీరవేణి రవీందర్, ధరావత్ శోభన్, మేడి కమల్ గౌడ్, కాసాని మహేందర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# అదుపుతప్పిన ద్విచక్ర వాహనం

### ఒకరికి తీవ్ర గాయాలు...

చెన్నారావుపేట, మే 1( జనం సాక్షి): ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామ శివారు మూలమలుపు వద్ద గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... బొల్లి కొండ గ్రామానికి చెందిన గుగులోతు రమేష్ తన ద్విచక్ర వాహనంపై నర్సంపేటలోని ఓ ఆసుపత్రిలో తమ బంధువు చికిత్స పొందుతుండగా చూడడానికి వెళ్లి తిరిగి బొల్లి కొండ గ్రామానికి వెళ్తుండగా ఖాదర్ పేట గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి.

# ఘనంగా మేడే వేడుకలు



బాలసముద్రంలో జెండావిష్కరణ చేస్తున్న తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు



మొగుళ్లపల్లిలో జెండావిష్కరణ చేస్తున్న మోహన్‌రెడ్డి



చెన్నారావుపేటలో..



చిట్యాలలో మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



కమలాపూర్‌లో..



ఎల్కతుర్తిలో




బచ్చన్నపేటలో..




పెద్దవంగరలో..

**హనుమకొండ ప్రతినిధి మే 1 (జనం సాక్షి) :** మేడే సందర్భంగా శుక్రవారం హనుమకొండ బాల సముద్రం లోని సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, జిల్లా నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, కర్రె లక్ష్మణ్,ఏదునూరి వెంకట్రాజం,కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, కందే నర్సయ్య, యాళ్ల సంజయ్, గుంటి రాజేందర్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**మొగుళ్ళపల్లి మే 01 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి మేడే సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు మల్లయ్య, కోశాధికారి కొమురయ్య, సభ్యులు ఓంకార్, ఆదిరెడ్డి, సంపత్ రావు, సంజీవరెడ్డి, చంద్రు, మల్లారెడ్డి, అజయ్ ,రాజు ,రాజయ్య , ఐలయ్య, క్రాంతి, మధుకర్, పాల్గొన్నారు.

**చిట్యాల, మే 01( జనం సాక్షి):** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో దమరశెట్టి వెంకన్న, మూసాపురి రమేష్, కదారి శ్రీను, గుర్రపు శ్రీధర్, కుమ్మరి నరేష్, మహమ్మద్ హైదర్ భాష, పెరుమండ్ల సాగర్, పాముకుంట్ల చందర్, గ్రోమోర్ కుమార్, ఉమ్మనవేనా నాగరాజ్, మహమ్మద్ అక్బర్ పాల్గొన్నారు.

**చెన్నారావుపేట, మే 1( జనం సాక్షి):** చెన్నారావుపేట, ఉప్పరపల్లి గ్రామాలలో సిపిఎం, సిపిఐ, ఎంసిపిఐయు, ఏఐటియుసి, సిఐటియు, సీనియర్ సిటిజన్ ల ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్, సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి, ఎం సిపిఐ యు మండల కార్యదర్శి జన్ను రమేష్, తాఫీ వర్కర్స్ సంఘం మండల అధ్యక్షులు బండి ఉపేందర్, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, సిపిఎం నాయకులు మంతుర్తి ఐలయ్య, కుక్కల సతీష్, రాజు, గర్నెపల్లి రాజు, పులి రవీందర్, గుండ్లపల్లి రాజ్ కుమార్, ఎదురబోయిన వీరేంద్రనాథ్, వేములపల్లి కుమారస్వామి, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**పర్వతగిరి,మే 1,(జనంసాక్షి) :** పర్వతగిరి మండల కేంద్రంలో కార్మిక సంఘలు (హమాలి సంఘం, భవన నిర్మాణ సంఘం,ఆటో యూనియన్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కుసం రామచందర్,ఉప సర్పంచ్ చింతకుంట్ల అనిత రమేష్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు,ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు చనమాల నరసయ్య,సీనియర్ నాయకులు వర్ధినేని పాపారావు,నరెడ్ల సూరయ్య, గడ్డం బాబు,చింతపట్ల అజయ్ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

**కమలాపూర్, మే 1 (జనం సాక్షి ) :** మండల కేంద్రంలో కార్మికుల జెండాను సీపీఐ మండల కార్యదర్శి నకీర్త ఓదెలు ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రామ్మూర్తి, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, నాయకులు గొల్లెల మహేందర్, గ్రామపంచాయతీ కార్మికులు హామాలి కార్మికులు పాల్గొన్నారు.

**ఎల్కతుర్తి (జనంసాక్షి) :** మండల కేంద్రం తో పాటు దామెర గ్రామపంచాయతీ లో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా గ్రామ సర్పంచ్ మంకని పద్మ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాజరయ్యారు. ఈ వేడుకలు వ్యవసాయం కూలీల సంఘం నాయకులు పొడేటి .రమేష్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో హమాలీ. రైతుల కూలి మేస్త్రి సంఘాల ద్వార మేడే సందర్భంగా ఎర్ర జెండాలను ఆవిష్కరించి సంఘటిత అసంఘటిత కార్మికులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సి ఐ ఎన్ టి యూ పి మండల ప్రధాన కార్యదర్శి శనిగరపూ రాజయ్య (సర్కార్) ఆధ్వర్యములో ఆటో. రిక్షా పండ్ల లారీ ట్రాక్టర్ డ్రైవర్లకు మేడే సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో టాటా ఏసీ యూనియన్ అధ్యక్షులు కాంధారి జనార్ధన్. జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఊట్కూరీ రాములు ప్రజా సంఘాల నాయకులు మర్రి శ్రీనివాస్ వేముల కృష్ణకర్ డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్ తండా మొండయ్య ఆరేపల్లి చంద్రమౌళి వేముల కుమారస్వామి వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేట మేడే 1( జనం సాక్షి):** మండల కేంద్రంలో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సిపిఎం పార్టీ.సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ సిఐటియు మండల కార్యదర్శి అన్నెబోయిన రాజు సిపిఎం పార్టీ మండల నాయకులు మిన్నలపురం ఎల్లయ్య. పర్వతం నరసింహులు. రావుల రవీందర్ రెడ్డి. బైరగొని బలరాములు. తాడెం రాములు. తదితరులు పాల్గొన్నారు

**పెద్దవంగర మే 1(జనం సాక్షి ) :** మేడే వేడుకలు శుక్రవారం మండల వ్యాప్తంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల అధ్యక్షులు కార్మిక జెండాను ఎగురవేసి, ఈ కార్యక్రమంలో నిమ్మల వీరన్న, భద్రయ్య, దీకొండ శ్యామ్, యాకయ్య, వెంకన్న, మల్లయ్య, పాల్గొన్నారు..

# ఎస్ఎస్సి జిల్లా టాపర్ కావ్యశ్రీకి ప్రశంసల వెల్లువ

- **శాలువాలతో ఘన సన్మానం, నగదు బహుమతులు అందజేత**




**వరంగల్ ప్రతినిధి, మే 1 (జనం సాక్షి) :** ఇటీవల వెలుబడిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత పొంది వరంగల్ జిల్లా టాపర్ గా ఘనత సాధించిన మల్లంపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన జనగం కావ్య శ్రీ కి ప్రశంసలు వెల్లువెత్తాయి. శుక్రవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భార్గవి అధ్యక్షతన వరంగల్ జిల్లా టాపర్ గా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన జనగాం కావ్య శ్రీ కి సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బూర రాధిక హేమచంద్ గౌడ్ మాట్లాడుతూ లక్ష్యంతో చదువుకుంటే ఉన్నత శిఖరాలకు ఎదగడం ఖాయమని అన్నారు. నేటి విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు చదివే అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు చదివి మల్లంపల్లి గ్రామానికి మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. కావ్యశ్రీ కి రూ. 5 వేల నగదు తో పాటు పూలమాలతో సత్కరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందని తెలిపారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడుతున్నాయని ఎందుకు ఉదాహరణ కావ్య శ్రీ అని తెలిపారు. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్ మాట్లాడుతూ చదువుతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులు సాధించినప్పుడే గురువులకు తల్లిదండ్రులకు ఆనందదాయకం అని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు భార్గవి మాట్లాడుతూ కావ్య శ్రీ ఉన్నత చదువుతోపాటు క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంటుందని అన్నారు.

పట్టుదలతో చదివిన విద్యార్థి కావ్యశ్రీ ఎస్ఎస్సి పరీక్షలలో 56 మార్కులతో 96 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో మొదటి స్థానం నుంచి ప్రభంజనం సృష్టించిందని తెలిపారు. నేడు కావ్య శ్రీ కి జిల్లా మొదటి టాపర్ కైవసం చేసుకోవడం వల్లనే మల్లంపల్లి హై స్కూల్ పేరు జిల్లా లెవల్లో మారుమోగుతుందని ఈ సందర్భంగా కొనియడారు. మండల జిల్లా స్థాయిలో ఉత్తీర్ణత సాధించి జిల్లా టాపర్ గా ఉన్న కావ్యశ్రీకి కపిల్ చిట్ ఫండ్ కంపెనీ మండల టాపర్ గా రూ.5 వేలు,జిల్లా టాపర్ గా రూ.1 లక్షా నగదు అందనున్నదని తెలిపారు.మూకాంబిక ఫౌండేషన్ నుండి రూ. 5 వేలు బహుమతిగా ఇస్తారన్నారు. భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు కావటి శ్రీనివాస్ అలాగే మరో ఇద్దరు ఉపాధ్యాయులు శ్రీనివాస్,విశ్వరాజ్ గోపాల్ బృందం కావ్యశ్రీ కి రూ. 10 వేలు బహుమతి ప్రకటించారు.అదే పాఠశాల రెండవ టాపర్ వెండి మేఘన 5 వేలు బహుమతిగా ప్రకటించారు.

**కావ్యశ్రీకి తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రశంసలు..**

మల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తడుక కొమురయ్య సువర్ణ మనవరాలు కావ్య శ్రీ ప్రభుత్వ పాఠశాలలో చదివి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన నేపథ్యంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి రూ.5 వేల నగదుతో శాలువాతో సన్మానించారు.

**మూకాంబిక ఫౌండేషన్ నుండి రూ. 5 వేలు బహుమతి**


మల్లంపల్లి హైస్కూల్ కు చెందిన జనగాం కావ్య ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి జిల్లా మొదటి టాపర్ గా ప్రతిభ కనబరిచింది. ఈ నేపథ్యంలో మూకాంబిక ఫౌండేషన్ నుండి రూ. 5 వేలు నగదు బహుమతిని అందజేశారు.పాఠశాల 3 టాపర్ గా ఉత్తీర్ణత సాధించగా అదే పాఠశాలకు చెందిన రఘునాదం అనే ఉపాధ్యాయుడు చిన్నారి డిగ్రీ చదివే వరకు 5 వేల చొప్పున నగదు బహుమతిని ఇస్తున్నామని ప్రకటించారు. అయితే తల్లిదండ్రులు లేని శిరీషకు గత కొన్ని సంవత్సరాలుగా స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నారని శిరీష తెలిపింది. అనంతరం పాఠశాల అధ్యాపకులు 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తాత్కాలిక చార్ట్ మెమోలు అందజేశారు. ఈకార్యక్రమంలో గుడ్డేల్లుగలపల్లె సర్పంచ్ రాజు, మల్లంపల్లి ఉప సర్పంచ్ సూరయ్య, రిటైర్డ్ ఏఎస్ఐ ముత్యాల కుమారస్వామి గౌడ్, మహిళా సంఘ ప్రతినిధి రజిత, ఉపాధ్యాయులు పి.కృపాల్, ఆర్.దేవేందర్,మహేంద్రనాథ్,కె.శ్రీనివాసం, ఎన్.రఘునాథం, కె. సుధాకర్ ,తాజుద్దీన్ ,పద్మశ్రీ ,ఎన్. నాగేష్, గుడ్డెలుగులపల్లె మాజీ సర్పంచ్ జంగిలి రవి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగ నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో మక్కలు ఎటువంటి కదలికలు లేవు

- **రైతులకు గన్ని సంచుల కొరత**
- **కంటాలు కాకా ఎండలో బిక్కు బిక్కు మంటూ రైతుల అరి గోసలు**
- **అధికారులపై,ప్రభుత్వంపై మండిపడ్డ మానుకోట మాజీ ఎంపీ మాలోత్ కవిత**



**గూడూరు, మే01 (జనంసాక్షి):** కొనుగోలు కేంద్రాలలో నెలల తరబడి పోసి ఉన్న మక్కలను ఐకేపీ,మార్క్ ఫెడ్ ద్వారా వెంటనే కొనుగోలు చేయాలనీ మాజీ ఎంపీ మాలోత్ కవిత ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించినారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి బాధలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు మక్కలను తీసుకొచ్చి నెల రోజులైనా పట్టించుకునే అధికారులే లేరని, రైతులు ఎండలో బిక్కు బిక్కు మంటూ కాంటాల కోసం,లారీల కోసం పడిగాపులు కాస్తున్నారని, ఐన కొనుగోలు కేంద్రాల వద్ద అధికారుల పట్టింపే లేదని వారు మండి పడ్డారు.జిల్లా అధికారి డిఎం ఫోన్లో మాట్లాడారు గూడూరు మక్కల కొనుగోలు కేంద్రంలో ఎటువంటి కదలికలు లేవని, మీరేం చేస్తున్నారని, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత మీదేనాని అన్నారు. గూడూరు ఏజెన్సీ ప్రాంతమైన గ్రామాల నుండి,తండాల నుండి భారీగా మక్కలు రావడం జరిగిందని, తీవ్రమైన ఎండలు కాస్తున్న రైతులు దిగులు పడుతూ ఉంటే, అధికారులు ఫోటోలకు పోజులిచ్చి పోవడం కాదని అన్నారు.దురదృష్టవశత్తు వాడగండ్ల వర్షం వచ్చి రైతుల మక్కలు తడిసిన పూర్తిగా నష్టపోయేది రైతే కాబట్టి రైతులకు ఏమైనా ప్రమాదం,ఇబ్బంది జరిగిన కాంగ్రెస్ పార్టీనే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని,మునుపెన్నడు లేని విధంగా రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపూరిస్తుందని,మహబూబాబాద్ జిల్లాలో మక్కలు,వరి పండించే రైతులకు అన్యాయం జరిగిన రైతుల పక్షనా బిఆర్ఎస్ పార్టీ నిలబడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జలగం సంపత్ రావు,నూకల సురేందర్,అరే వీరన్న,బోడ కిషన్,ఎండీ రహీంపాషా,దారవత్ రవి,రైతులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



# మొక్కజొన్న పంట దగ్ధం...

**రూ. 1లక్ష 70 వేల నష్టం...**

**చెన్నారావుపేట, మే 01(జనం సాక్షి):** ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో మొక్కజొన్న పంట చేనుతోపాటు నీటి పైపులు దగ్ధమైన సంఘటన మండలంలోని ఎల్లయ్యగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లుకు చెందిన మొక్కజొన్న పంట చేను ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి చేనులో ఉన్న మొక్కజొన్న కంకులు మొత్తం కాలి బూడిదయ్యాయి. నీటి పైపులు కాలిపోయాయి. రూ. 1 లక్ష 70 వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతు జినుకల కనకమల్లు తన గోడును వెళ్ళబోసుకున్నాడు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వేడుకున్నాడు.

# అధికారులకు భూసేకరణ పైన దృష్టి ఉందే తప్ప

**రైతుల సందేహాలను నివృత్తి చేయడంలో దృష్టి లేదు.**



మహా ముత్తారం మే 01(జనం సాక్షి)చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధించి కాలువల నిర్మాణం కోసం భూసేకరణ పైనే అధికారుల దృష్టి వుంది తప్ప, రైతుల సమస్యలను పరిష్కరించడంలో వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పొలం రాజేందర్ ఆరోపించారు. శుక్రవారం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్మాణంలో భాగంగా మహా ముత్తారం మండలంలోని పోలారం,ముత్తారం, వజినేపల్లి శివారులో భూసేకరణ పనులు ప్రారంభించే క్రమంలో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే నిర్వహించడం వల్ల రైతుల పేర్లు పూర్తిగా నమోదు కాలేదు, అంతేకాకుండా కాల్వ నిర్మాణం కోసం సేకరించే విస్తీర్ణం మొత్తం కూడా నమోదు చేయకుండా,ఇవన్నీ ఇలా ఉండగా అధికారులు రైతుల డాక్యుమెంట్స్ పత్రాలు అందజేయాలని ఆ తర్వాత రైతుల సమస్యలు నివృత్తి చేయకుండానే రైతుల ఫోటోలు ఇంటికొచ్చి తీసుకోవడం ఇవన్నీటి పట్ల ఒక వైపున రైతులు ఆందోళన చెందుతుంటే కనీసం రైతుల గోడును వినిపించుకోవడంలో అధికారులు మొండివైకరి ప్రదర్శించారని వారు అన్నారు.ఈ విషయంపై మహా ముత్తారం మండల్ తాసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు.అనంతరం రైతులు మాట్లాడుతూ భూసేకరణ విషయంలో అవకతవకలు జరిగాయని భూ సర్వే ని రైతులకు సమాచారం ఇచ్చి మోక సర్వే రైతుల ముందే మళ్లీ సర్వే చేయాలని కోరారు.

# మార్కెట్లో ధాన్యం రైతుల పడిగాపులు

**అమెరికా పర్యటనలో ఎమ్మెల్యే**



**పాలకుర్తి, మే 01 (జనంసాక్షి):** గత నెల రోజులుగా పాలకుర్తి వ్యవసాయ మార్కెట్లో మక్కా రైతులు కొనుగోలు లేక. పడిగాపులు కాస్తున్నారని, ఎమ్మెల్యే కు మొర పెట్టుకుందామని భావిస్తే, స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అమెరికాలో పర్యటిస్తున్నారని. మాజీ జెడ్పిటిసి పూస్కూరి శ్రీనివాసరావు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి వ్యవసాయ మార్కెట్లో రైతులు తీసుకువచ్చిన మక్కలు అధికారులు కొనుగోలు చేయకపోవడంతో మక్కల కుప్పల వద్దనే రైతులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. గన్ని బ్యాగులు రైతులను కొని తెచ్చుకోమంటున్నారని. అధికారులకు విజ్ఞప్తి చేసినప్పుడు కూడా కాంటాలు వేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఈనెల 5 వ తేదీ వరకు వరకు మక్కలు కొనుగోలు చేయకబోతే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ రైతులతో కలిసి కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి. వైస్ చైర్మన్ కారు పోతుల వేణు, సర్పంచులు కమ్మగాని విజయ. నాగన్న, బానోత్ మహేందర్ నాయక్.కడుదుల కర్ణాకర్ రెడ్డి, కటారి పాపారావు, లకావత్ సురేష్ నాయక్, వెంకట్ నాయక్, బీరెల్లి రవి వర్మ, కత్తి.దస్తగిరి. ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా మేడే ఉత్సవాలు

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.**




**ములుగు ప్రతినిధి,మే 01(జనంసాక్షి) :** జిల్లా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మే డే వేడుకలలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉద్యోగ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఉద్యోగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్మికుల సంక్షేమంలో భాగంగా మే డేను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నైపుణ్యం లేని కార్మికుల నైపుణ్యం పెంపొందించేందుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు, పారిశ్రామిక శిక్షణ సంస్థల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.